తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## తిరుమల తరహాలో నిత్యసేవలు



తిరుమల, జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి: జమ్మూలోని మజీన్‌గ్రామంలో సూర్యపుత్రి నది ఒడ్డున నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం గురువారం మధ్యాహ్నం నుంచి భక్తులకు దర్శనం భాగ్యం లభించింది. ఇప్పటికే ఇక్కడ ఆలయం నిర్మాణం పూర్తిచేసుకుని మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమల ఆలయంలో జరిపించే తరహాలోనే ప్రతిరోజూ నిత్యసేవలు జరుగుతాయి.

## వైభవంగా చక్రస్నానం

### అప్పలాయగుంటలో ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు





వడమాలపేట, జూన్ 8 ప్రభాతవార్త: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం చక్రస్నానంతో వైభవంగా ముగిసాయి. వేకువ జామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి అర్చకులు నిత్య కైంకర్యాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 8 గంటలకు పల్లకి ఉత్సవం జరిగింది. శ్రీనివాసుడు ఉభయదేవేరులతో పల్లకిలోకొలువుదీరి మాడవీధుల్లో విహరించారు. 9 గంటలకు తిరిగి వాహన మండపం చేరుకున్న స్వామివారికి ఉభయ దేవేరులకు స్నపన తిరుమంజన గావించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ల, పసుపు, చందనాలతో అభిషేకం జరిగింది. ఉదయం 10.15 గంటలకు స్వామివారితో పాటు చక్ర తాళ్వారులకు చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి తరలివచ్చిన భక్తులు స్వామివారితోపాటు పుష్కరిణీలో స్నానం చేసి మోక్షం పొందారు. రాత్రి కైంకార్యలు అనంతరం ఏడు గంటలకు ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. అర్చక బహుమానంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాల్లో సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్, ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, రమణాచార్యులు, వేదపండితులు, షరాబు రామకృష్ణ, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘరానా మాయగాళ్ళు !

### తిరుమలలో ట్యాక్సీలకు వైట్‌బోర్డు ప్రయాణీకులతో ఎంచక్కా తిరిగేస్తున్నారు



ప్రభాతవార్తప్రతినిధి–తిరుమల: తిరుమల పోలీసులు విస్తుపోయేలా ఏకంగా ట్యాక్సీలకు వైట్‌బోరు (సొంత వాహనాలు)తగిలించుకుని ఎంచక్కా ప్రయాణీకులైన భక్తులను ఎక్కించుకుని తిరిగేస్తున్నారు. అటు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ట్యాక్సీలుగానే చెల్లిస్తున్నా అలిపిరి టోల్‌గేట్‌లో వైట్‌బోర్డు క్రింద టోల్‌ఫీజు కట్టేసి తిరుమలకు వచ్చేస్తున్నారు. కొండపై ఇలా వైట్‌బోర్డులు తగిలించుకుని ప్రయాణీకులను ఎక్కించుకుని కొండంతా చుట్టేస్తుండటంతో ఏకంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించేస్తున్నారు. రెండు రోజులు క్రిందట తిరుమల ట్రాఫిక్ పోలీసులకు అనుమానం రావడంతో ఉన్న ఫళంగా రాంభగీచా బస్టాండు, వరాహస్వామి అతిధిగృహాలు, ఆర్టీసిబస్టాండు ప్రాంతాల్లో పలు కార్లు, ఇన్నోవాలు తనిఖీ చేయడంతో ఈ రహస్యం వెలుగుచూసింది. దీంతో తిరుమల పోలీసులను మస్కాకొట్టేలా కొందరు ట్యాక్సీల డ్రైవర్లు వ్యవహారం తయారైందని గుర్తించారు. దీనిపై తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేయడంతో దుమారం రేపింది. సొంత వాహనాల ముసుగులో ట్యాక్సీలను నడుపుకుంటూ తిరుమలలో పోలీసులను మస్కాకొడుతున్న ఘరానా వాహనచోదకుల మాయగాళ్ళు వ్యవహారం సంచలనంగా మారింది.

**-ట్రాఫిక్ పరిష్కారానికి ట్యాక్సీలకు అనుమతి నో:**

తిరుమలకొండపైకి ప్రతిరోజూ దాదాపు ఐదువేల పైగా వాహనాలు యాత్రికులతో వస్తున్నాయి. ఇందులో తిరుపతి,తిరుమలకు చెందిన వాహనాలు మూడువేల వరకు ఉన్నాయి. వీటిల్లో సగానికిపైగా నాలుగు చక్రాల వాహనాలు ట్యాక్సీలు(పసుపురంగు బోర్డు రెండువందల లోపు సొంత వాహనాలు (వైట్‌బోర్డువి)తిరుగుతున్నాయి. తిరుమలలో ట్రాఫిక్ సమస్య అదిగమించేందుకు, యాత్రికులకు ఇబ్బంది లేకుండా సొంత వాహనాలను జిఎన్‌సి టోల్‌గేట్ నుంచి ఆర్టీసి బస్టాండు మీదుగా ఎస్ఎన్‌సి, ఎస్ఎంసి పద్మావతి విచారణ కార్యాలయం, శ్రీవారి ఆలయం వరకు అనుమతినిస్తారు. అదే ట్యాక్సీవాహనాలకు కొంత నిబంధనలు ఉన్నాయి. రింగురోడ్డుమీదుగా వరాహస్వామి అతిధిగృహాలు, శ్రీవారిపాదాలు, రాంభగీచా బస్టాండు సమీపంలో వరకు అనుమతిఉంది. ఈ కారణంగా ట్యాక్సీలు తిరుమల నుంచి యాత్రికులను తిరుపతికి దించడం, తిరుమలలో కొన్ని చోట్లవరకే పరిమితం. గిట్టుబాటు రావడంలేదని ఏకంగా ట్యాక్సీవాహనాలను వైట్‌బోర్డు వేసుకుని విచ్చలవిడిగా తిరిగేస్తున్నారు. ఈ సమస్య తీవ్రంగా కావడంతో ట్రాఫిక్ పోలీసులు నిఘా ఉంచారు. ఇలా నిబంధనలు విరుద్దంగా వైట్‌బోర్డులతో తిరిగే వాహనాలపై చర్యలు తీసుకునేందుకు వీలుంటుంది. మరీ తిరుమలలో ట్యాక్సీలు వైట్‌బోర్డుతో తిరుగుతుండటంపై పోలీసులు సీరియస్‌అయ్యారు.

**నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు :డిఎస్పీ కొండయ్య**

తిరుమల పుణ్యక్షేత్రం కావడంతో యాత్రికులకు ఇబ్బంది కలగకుండా ట్యాక్సీవాహనాలకు నిబంధనల మేరకు పసుపురంగు నంబర్‌ప్లేట్ బోర్డులు ఉండాలని, ఇలా గాకుండా చట్టం ఉల్లంఘిస్తే ఆ వాహనాల డ్రైవర్లు, యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తిరుమల ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్య హెచ్చరించారు. కొండపై వాహనాలను కొన్నిచోట్లకు అనుమతించడంలేదనే కారణంగా ట్యాక్సీలకు వైట్‌బోర్డులు వేసుకుని తిరగడం మంచిదికాదన్నారు. ఇప్పటికైనా అలాంటి వాహనదారులు నిబంధనల మేరకు నడుచుకోవాలని కోరారు.

### జగనన్న విద్యా కానుక పంపిణీకి

## చర్యలు చేపట్టండి

### జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు ఆలస్యం లేకుండా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి



తిరుపతి కలెక్టరేట్, జూన్ 8, ప్రభాతవార్త

జగనన్న విద్యా కానుక ఈ నెల 12న పంపిణీకి సిద్ధంగా ఉండాలని శనివారం లోపు అన్ని పాఠశాలలకు చేరేలా చూడాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్. జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పలు పథకాలపై వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా తిరుపతి కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు హాజరైయ్యారు. అనంతరం జిల్లాకలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ విద్యార్థులకు అందించనున్న జగనన్న విద్యా కానుక నాణ్యతను మండల పరిధిలో పరిశీలించడం జరిగిందని, మండల స్టాక్ పాయింట్ నుంచి పాఠశాలలకు సకాలంలో చేరాలని అన్నారు. నాడు నేడు పనులకు సంబంధించి మరుగుదొడ్ల , త్రాగునీరు, విద్యుత్ వంటివి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాల్సి ఉంటుందని అన్నారు. రాగి జావ, జగనన్న గోరుముద్ద అమలు సక్రమంగా జరగాలని అన్నారు. డాక్టర్ కాన్సెప్ట్ విధానంలో గుర్తించిన దయాబెటిస్, హైపర్ టెన్షన్ గల వారికి క్రమం తప్పకుండా నెలకు సరిపడా మందులు అందించడం, వైద్య పరీక్షలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 18360 గర్భవతులు వుంటే హైరిస్క్ ఇద్దరిని గుర్తించారని వారిని తరచూ సంబంధిత పిహెచ్‌సి డాక్టర్ పరీక్షలు నిర్వహించడం, ప్రసవ సమయానికి 10 రోజుల మునుపే ఆసుపత్రికి తీసుకెళ్లాని అన్నారు. అవ్వ తాత కంటి వెలుగు క్రింద గుర్తించిన క్యాటరాక్ట్ ఆపరేషన్లు దృష్టిపెట్టి పూర్తి చేయాలని అన్నారు. ఎన్‌సిడి, సిడి సర్వేలో గుర్తించిన వ్యాధులకు తప్పనిసరి మందులు అందించడం జరగాలన్నారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణాలు ప్రత్యేక శ్రద్ధతో సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని అన్నారు. జగనన్నకు చెబుదాం 1902 ద్వారా అందిన 1296 ఫిర్యాదులను 66 శాతం పూర్తి చేశారని మిగిలిన ఫిర్యాదులు నిర్ణీత గడువులోపు అర్థవంత పరిష్కారం చూపాలని అలాగే స్పందన గడప గడపకు మన ప్రభుత్వంలో అందిన వాటిపై దృష్టి సారించాలని అన్నారు. ఈ సమీక్షలో సిపిఓ అశోక్ కుమార్, డిఎల్‌డిఓ సుశీల దేవి, పిడిఐసిడిఎస్ జయలక్ష్మి, డిఎంహెచ్‌ఓ శ్రీహరి, విద్యా శాఖ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు

### పుంగనూరు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి సుడిగాలి పర్యటన



సదుం, చౌడపల్లె, పుంగనూరు జూన్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం పుంగనూరు నియోజక వర్గంలో సుడిగాలి పర్యటన జరిపారు. ఈపర్యటనలో ఆయన పలు ప్రారంబోత్సవాలు,శంకుస్థాపనలు చేశారు. ఉదయం సదుం మండలం వైఎస్సార్ కాలనీ వద్ద రూ.8కోట్ల అంచనాతో నిర్మించనున్న పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం రూ.10లక్షల62వేలతో గార్గేయనదిపై కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద ప్లై ఓవర్‌కు విద్యుద్దీకరణ పనులను రూ.4.60కోట్లతో నిర్మించిన వంతెనను ఆయన ప్రారంభించారు. అనంతరం మార్తువారిపల్లెకు చెందిన చిన్నపాపకు రూ.1.50లక్షలు, తిమ్మానాయనపల్లెకు చెందిన అమరావతమ్మకు రూ.1.70లక్షలు జంగంపల్లెకు చెందిన నాగరాజుకు రూ.38వేలు,బయ్యారెడ్డిగారిపల్లెకు చెందిన చలపతికి రూ.35వేలు చొప్పున ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మంత్రి చౌడేపల్లె లో ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నిధులు రూ.కోటి 60లక్షలతో నిర్మించిన పోలీసుస్టేషన్,సర్కిల్ కార్యాలయాలను ప్రారంభించారు. అదేవిదంగా లద్దిగం గ్రామంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించారు. అనంతరం రూ.5లక్షలతో నిరి ్మంచిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. పుంగనూరులో రూ.2.6కోట్లతో నిర్మించిన మండల పరిపాలన భవన సముదాయంను ప్రారంభించారు. అతనంతరం తూర్పుమొగసాల,వ్యవసాయమార్కెట్ యార్డు వద్ద నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రారంభించారు. కాటిపేరిలో రూ.8 కోట్లతో నిరి ్మంచనున్న వ్యవసాయపాలిటెక్నిక్ కళాశాలకు భూమి పూజ చేశారు. చెదళ్లలో రూ.97.07కోట్లతో నిర్మించనున్న 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమి పూజ చేశారు. మేలుపట్ల సబ్‌స్టేషన్ పరిదిలోరూ.67లక్షలతో విద్యుత్తు లైన్ ఆదునీకరణ పనులకు సంబందించి పూజలు చేశారు. ఈసందర్భంగా జరిగిన సభలోఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఅర్హులందరికి పథకాల లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తోందన్నారు. పడమటి ప్రాంతాలలో సాగునీరు, తాగునీరు సమస్య నివారనకు మూడు రిజర్వాయర్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. రానున్న పది నెలల్లో అసంపూర్ణంగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమాల్లో జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ కొండవీటి నాగబూషణం, పలమనేరు ఆర్‌డీఓ శివయ్య,తహశీల్దారు సీతారాం, ఎంపీడీఓ నారాయణ,ఎఎంసీ చైర్మెన్ అమర్నాదరెడ్డి, జిల్లా వక్స్‌బోర్డు ప్రెసిడెంట్ రహమతుల్లా,జింకావెంకటాచలపతి,నాగరాజురెడ్డియాదవ్,చంద్రారెడ్డియాదవ్ తదితరులు పాల్గొన్నారు. .ఈకార్యక్రమాలలోఆయనతోపాటు జిల్లా కలెక్టర్ షన్మోహన్,చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డెప్ప,తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చానన్స్‌లర్ పద్మనాభరెడ్డి,రిజిస్ట్రార్ రవి, డీన్ బ్రహ్మయ్య,ఎస్టేట్ ఆఫీసర్ నగేష్, ఉపాధిహామీ పథకం స్టేట్ కౌన్సిల్ మెంబర్ విశ్వనాథ ం,జడ్పీసీఈఓ ప్రభాకరరెడ్డి,డ్వామా పీడీ గంగాభవాని, డీపీఓ లక్ష్మి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి,తితిదే బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ అదే సీన్..

### రామకుప్పం ఎంపిపి ఎన్నిక వాయిదా



కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త

రామకుప్పం మండల ఎంపిపి, రెండో వైస్ ఎంపిపి ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. గురువారం ఎన్నికల అధికారి ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ పురుషోత్తం నేతృత్వంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికలు జరిపేందుకు అంతా సిద్ధం చేశారు. అయితే ఈ సమావేశానికి ఎంపిటిసి సభ్యులు ఎవరూ రాకపోవడంతో ఎన్నికలు వాయిదాపడ్డాయి. కుర్చీలు అన్నీ ఖాళీగా కన్పించాయి. రామకుప్పం మండల వైకాపా కో - కన్వీనర్ చంద్రారెడ్డి భార్య శాంతకుమారి గతంలో ఎంపిపిగా ఎన్నికయ్యారు. అనారోగ్య కారణాలతో ఆమె మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మొదటి వైస్ ఎంపిపిగా ఉన్న సుబ్రమణ్యంను అప్పట్లో ఇన్‌చార్జ్ ఎంపిపిగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం ఎంపిపిగా సు బ్రమణ్యం కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీ పెద్దల సూచనల మేరకు ఎంపిటిసి సభ్యులు ఎవరూ ఎన్నికలకు హాజరు కావడం లేదని సమాచారం. దీంతో ఎంపిపి, రెండో వైఎస్ ఎంపిపి ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి.

## అదుపులేని పాలన: దళారుల సామ్రాజ్యం

### ప్రగతి ప్రకటనలకే పరిమితం:మాస్టర్ ప్లాన్ ప్రశ్నార్థకం నేడు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం

**దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన గాడి తప్పింది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయంలో దళారుల ఇష్టారాజ్యంగా మారింది. ఇక్కడ దళారులందరూ రాజకీయ నాయకుల సిఫార్సులతో కొనసాగుతున్నవారే. ఇక ప్రగతి ప్రకటనలకే పరిమితమైంది. మాస్టర్ ప్లాన్ ప్రణాళికలు మార్పులు చేర్పులతో అటకెక్కాయి.రూ.వందకోట్లు వెచ్చించిన స్థలాలను కాపాడుకోలేని స్థితి.దేవస్థానం నుంచి పనులు తీసుకుంటే చాలు ఎప్పుడు చేసినా పర్వాలేదనే కాంట్రాక్టర్లు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సరఫరా చేస్తున్న సరకుల్లో నాణ్యత ఎంతో ముక్కంటీశునికే ఎరుక.ధర్మకర్తల మండలి ప్రమేయం లేకుండానే బదిలీలు ఇలా పరిపాలనా అస్తవ్యస్తంగా మారింది. మూడు నెలలకొక మారు సమావేశాలు కూడా జరుపుకోలేని దయనీయ స్థితిలో నేడు ధర్మకర్తల మండలి సమావేశం జరగనుంది.చైర్మెన్ రాతమూలకంగా ఉత్తరం ఇచ్చిన రెండు నెలలకు అధికారులు సమావేశం ఏర్పాటు చేయటం గమనిస్తే ఇక్కడ పరిపాలనా తీరుకు అద్దం పడుతుంది.**



శ్రీకాళహస్తి, జూన్ 8 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం రాష్ట్రంలోని పెద్ద దేవాలయాల్లో ఒకటిగా ఉంది.ఇక్కడి ఆలయ నిర్వహణ ఖర్చులు కేవలం 17శాతం మాత్రమే. అయితే ఇక్కడ రెగ్యూలర్ ఉద్యోగుల సంఖ్య పరిమితం. అయితే ఉచిత సేవకులు, ఇతర శాఖల్లో పని చేసే వారి సంఖ్య అపరిమితం. శ్రీకాళహస్తీశ్వరాలయం వ్యాపార కేంద్రంగా మారిందని సాక్షాత్తు విశాఖ శారదపీఠాధిపతియే వ్యాఖ్యానించటం గమనించదగ్గ విషయం.

**రూ.130కోట్లుఆదాయం:**

శ్రీకాళహస్తీశ్వరుని ఏడాది ఆదాయం రూ.130కోట్ల వరకు ఉంది. ఇందులో సిబ్బంది జీత భత్యాలకు ఏటా రూ.12కోట్లు చెల్లిస్తున్నారు.ఆలయానికి సంబంధించిన ఆదాయాల్లో సింహాభాగంలో ఖర్చుల్లో 'సరకుల కొనుగోలు'ఈపద్దుకింద ఏటా రూ.30కోట్లు చెల్లిస్తున్నారు. ఆలయంలో ప్రసాదాల తయారి, నిత్యాన్నదాన పథకంకు సంబంధించి సరకుల కోను'గోలు'మాల్ జరుగుతుందన్న విమర్శలు,ఆరోపణలు బహిరంగ రహస్యమే.అయితే కాంట్రాక్టర్ టెండర్లు ఏం వేస్తున్నారు. సరకులు ఎలాంటి అందిస్తున్నారనే అంశం శివయ్యకే ఎరుక. ఇక ఆలయంలో పరిపాలన అంతా రహస్యమే. ంరెగ్యూలర్ సిబ్బంది బాధ్యత లేని సీట్లలో పని చేస్తుంటే ఆదాయాలు వచ్చే సీట్లలో 'రాజకీయ పలుకుబడి' కల్గిన వారు పని చేస్తున్నారు. ధర్మకర్తల మండలి బాధ్యతలు చేపట్టి 15 నెలలు దాటుతున్నా ధర్మకర్తల మండలి ఒక్కసారి అయినా ఆలయ ఆదాయ వనరులేమిటి? ఆలయ ఆస్తులేమిటి? కోర్టు వివాదాల్లో ఆస్తుల పరిష్కారం ఏమిటి? అనే దిశగా చర్చించలేదంటే ఇక్కడ పరిపాలనలో ధర్మకర్తల మండలి స్థానం ఏమిటో అర్థమౌతుంది.

**రెగ్యూలర్ ఇఓ లేక . . .**

శ్రీకాళహస్తీశ్వరుని ఆదాయాలు రూ.130కోట్లు కాని 12 నెలలుగా ఈ ఆలయానికి రెగ్యూలర్ ఇఓ లేదంటే పాలకుల పరిపాలనా తీరుకు అద్దం పడుతుంది. ఇక్కడి ఆలయంలో పని చేస్తున్న రెగ్యూలర్ ఇఓను గత ఏప్రిల్‌లో బదిలి చేసారు. ఆయన స్థానంలో దేవాదాయశాఖకు చెందిన ఆర్‌జెసి ని ఫుల్ అడిషనల్‌చార్జి అప్పగించారు. ఆయన రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను పర్యవేక్షించాలి. కాబట్టి శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలన మీద పూర్తి స్థాయిలో పర్యవేక్షించలేకపోతున్నారు. ఆలయంలో 'దళారుల ఇష్టారాజ్యంగా'మారింది. అంతేకాక 15రోజులకు, నెలకొక మారు అంతర్గత బదిలీలు చేపట్టడంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ఏజెన్సిల మార్పులతో అటకెక్కింది. శివాటుశివా రోడ్డు నిర్మాణం ప్రకటనలకే పరిమితమైంది ఇలాంటి కీలక అంశాలు చర్చించాల్సిన ధర్మకర్తలమండలి సమావేశాలు ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారింది.

### కోలాహలంగా ప్రారంభమైన

## శ్రీచెంగాళమ్మ తిరునాళ్లు





సూళ్లూరుపేట, జూన్ 8 ప్రభాతవార్త

తెలుగు, తమిళ భక్తుల ఆరాధ్యమైన శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవి తిరునాళ్ల గురువారం సాంప్రదాయబద్ధంగా వస్తున్న బలిహరణ కార్యక్రమంతో కోలాహలంగా ప్రారంభమైంది. శుక్రవారం నుంచి తిరునాళ్లలో ప్రధాన ఘట్టాలు ప్రారంభం కానున్నాయి. తిరునాళ్లలో భాగంగా అంబారీల ప్రతిమలను ఆలయ రాజగోపురం ముందు అమర్చారు. ఈ అంబారీలు నిజమైన ఏనుగులను తలపిస్తూ భక్తులను ఆకర్షిస్తున్నాయి. ఆలయం ప్రాంగణంతో పాటు పట్టణంలోని ప్రధాన వీధుల్లో విద్యుత్ శోభతో ముస్తాబు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా ఉన్న శ్రీచెంగాళమ్మ మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, వివిధ రకాల స్టాల్స్ అలరిస్తున్నాయి. అలాగే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సినీనటి సురభి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పల్సర్ బైక్ రమణ, శ్రీకళాంజలి వారి పాటకచ్చేరి, జబర్దస్త్ బృందం హాస్యవల్లరి, అభిమాస్టర్ బృందంచే సినిమా డాన్సులు సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించడంతో పాటు కొంతసేపు సందడి వాతావరణం నెలకొనేలా చేశారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి నేతృత్వంలో కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి తిరునాళ్లను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. శుక్రవారం సుడిమాను ప్రతిష్ట, సుళ్ల ఉత్సవం ప్రత్యేకంగా నిలుస్తాయి. గొల్లలమొలువు గ్రామం నుంచి సాంప్రదాయబద్ధంగా తీసుకొస్తున్న అమ్మణ్ణి సారెను తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు గొల్లలమొలువు గ్రామస్థులు ఘనంగా చేపడుతున్నారు.

# గడప గడపలో ఎమ్మెల్యేకు నిరసన సెగ

బంగారుపాళ్యం, జూన్ 8 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు నిరసన సెగలు తగిలాయి. మండలంలోని మొగిలివారిపల్లి గ్రామానికి గురువారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే మొదట గ్రామంలోని దళితవాడకు చేరుకొని ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఇంటికి వెళ్ళి వారికి అందిస్తున్న లబ్ధి సంక్షేమ కరపత్రాలను చదివి వినిపించారు. అనంతరం గ్రామంలోకి విచ్చేసిన ఎమ్మెల్యేకి తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను చూస్తూ ఎమ్మెల్యే గ్రామంలోకి రావడంతోనే ఆలయంలోని మైక్‌సెట్‌లో తెలుగుదేశంను కీర్తిస్తూ పాటలు పెట్టారు. ఆ పాటలను నిలుపుదల చేయడానికి వైకాపా కార్యకర్తలు గుడిలోకి చొచ్చుకొని వెళ్ళారు. అక్కడే వున్న టిడిపి నాయకులు మా గ్రామం మా ఇష్టం ఏ పాట అయిన పెడ్తాం అంటూ వైకాపా కార్యకర్తలను అడ్డుకొన్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలకు చెందిన వారిని నచ్చజెప్పి పాటలను ఆపు చేయించారు. గ్రామంలోని లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధి కరపత్రాలను ఎవరు తీసుకోలేదు. మా గ్రామానికి ఈ ప్రభుత్వం ఏమి చేసిందని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యేకి కరపత్రాలు ఎవరు తీసుకోకపోవడంతో వెనుతిరిగారు. ఇదే విధంగా ఎమ్మెల్యేకి నిరసనలు తగలడంతో ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ పరిధిలోని బలిజపల్లి నందు ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం జయంతి గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## కుప్పం ఆర్టీసీ డిఎంగా పెంచులయ్య బాధ్యతలు

కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త



కుప్పం ఆర్టీసీ డిపో నూతన మేనేజర్‌గా పెంచులయ్య బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. నూతన డిఎంగా బాధ్యతలు చేపట్టిన డిఎంకు ఎన్ఎంయుఎ కమిటీ నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఛైర్మన్ బొట్టు మణి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్‌కుమార్, అధ్యక్షుడు మునస్వామి, కార్యదర్శి జయపాల్, గ్యారేజ్ అధ్యక్షుడు వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిలీప్‌కుమార్, జాయింట్ కార్యదర్శి మునెప్ప, నారాయణ, జెఎస్ నారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తకాలపై అవగాహన పెంచుకోవాలి

పలమనేరు, జూన్ 8, ప్రభాతవార్త:

విద్యార్థులు పుస్తకాలపై అవగాహన పెంపొందించుకోవాలని పలమనేరు గ్రంథాలయ అధికారి హేమకుమార్ తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వివిధ రకాల పుస్తకాల పట్ల అవగాహనను మక్కువను ఆంగ్ల విద్యను మెరుగుపరచుకోవడానికి జ్ఞాపకశక్తిని ఏ విధంగా మెరుగుపరుచుకోవాలన్న అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం సుమారు 60 మంది విద్యార్థులకు యోగ విద్య గురువు నందగోపాల్ ఆధ్వర్యంలో యోగ విద్య తరగతులను నిర్వహించారు.

## సిద్ధఔషధ నేత్ర చికిత్స



శ్రీకాళహస్తి, జూన్ 8 ప్రభాతవార్త

వరదయ్యపాళెం మండలం బత్తల వల్లంలో సిద్ధ హస్తులు సంప్రదాయబద్ధంగా ఉపయోగించుకునే కొన్ని అరుదైన మూలికల సారాలనుకళ్ళలో వేయటం వల్ల కంటికి సంబంధించిన వ్యాధులు నయమౌతాయని జనంలో నమ్మకం. ఈ నేపథ్యంలో ఏకం ఆవరణలో లోకా ఫౌండేషన్ సారథ్యంలో అరుదైన ఔషధ నేత్ర చికిత్స స్థానికులకు అందాలనే ఉద్దేశంతో ప్రతి నెల రెండు గురువారాలు కార్యక్రమాలను నిర్వహించామని నిర్వాహకులు వివరించారు. శిబిరంలో సిద్ధ వైద్యులు సతీష్ మాట్లాడుతూ చూపు తగ్గిన వారికి దూరదృష్టి, హ్రస్వదృష్టి, మచ్చల క్షణిత, గ్లూకోమ, రెటీనా, తలనొప్పి, కళ్ళలో నీరు కారటం వంటి సమస్యలతో బాధపడుతున్న వారి కోసం ఈ ఔషధం తయారు చేసామన్నారు. శతాబ్ద కాలంగా తమ పూర్వీకులు చేస్తున్న వైద్యాన్ని గుర్తించిన అమ్మాభగవాన్ ఏకం ఆలయానికి చెందిన లోకా ఫౌండేషన్ ఇక్కడికి ఆహ్వానించారన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలోటెక్నాలజీ విపరీతంగా పెరగటంతో ప్రపంచ ఏకీకరణ సందర్భంగా మనిషి తన శరీరంలో ఎక్కువ భాగం కంటికి మనిషి అవసరానికి మించిన భారాన్ని వత్తిడిని వేస్తున్నాడని ఎక్కువ గంటలు మేల్కొవటం అవసరానికి మించి చూడటం ప్రయాణ సమయాల్లో, కార్యక్రమాల సమయాల్లో మనిషి కళ్ళపై వేస్తున్న వత్తిడితో కంటి సమస్యలు పెరుగుతున్నాయని వారికి ఔషధ చికిత్స ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమాలను ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజి తెలిపారు.

## నేడు జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం

చిత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త:

చిత్తూరు నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్వీ సెట్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన అధికారి బి.ప్రదీప్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ రెడ్డప్ప హాజరు కానున్నారని, ఈ కార్యక్రమంలో చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ, నృత్యం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు శుక్రవారం ఉదయం 9.30 గంటలలోపు ఎస్వీ సెట్ ఇంజనీరింగ్ కళాశాలకు వచ్చి తమ దరఖాస్తులను అందించవచ్చునన్నారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాలు కైవసం చేసుకొన్న వారికి నగదు బహుమతితో పాటు ప్రసంశాపత్రం అందిస్తామన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అవకాశం వుంటుందన్నారు. 15 నుండి 19 సంవత్సరాల మధ్య వుండే యువత ఈ పోటీలకు అర్హులని ఆయన తెలిపారు. వివరాలకు 08572 - 241317 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## రేపు ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ సమావేశం

- కలెక్టర్ సగిలి షన్మోహన్

చిత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త:

ఉమ్మడి చిత్తూరు జిల్లా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10.30 గంటలకు జడ్పీ సమావేశభవనంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ సగిలి షన్మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశ నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డిని ఆదేశించారు. జడ్పీ సమావేశ సమాచారంను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ సిఎం నారాయణస్వామి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్, జిల్లా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజాలు, ఎంపీలు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, రెడ్డప్ప, డాక్టర్ గురుమూర్తిలు, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు అవుతారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

## ఘనంగా శ్రీబేటరాయస్వామి పాదాల ప్రతిష్ట

కుప్పంరూరల్, జూన్ 8 ప్రభాతవార్త



మండలంలోని శ్రీబేటరాయస్వామి ఆలయం కొండ కింది ప్రాంతంలో గురువారం శ్రీబేటరాయస్వామి వారి పాదాల ప్రతిష్ట కార్యక్రమంను ఘనంగా చేపట్టారు. పూజారి ప్రతాప్ సింహ అధ్వర్యంలో తొలిమెట్టు (శ్రీవారిపాదాలు)ను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంకు వచ్చే భక్తులు తొలుత శ్రీవారి పాదాలు సందర్శించిన అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకోవాలని పూజారి ప్రతాప్ సింహ్ సూచించారు. పాదప్రతిష్ట కార్యక్రమంలో చంద్రబాబు కార్యదర్శి మనోహర్ దంపతులు, నేతలు రాజ్‌కుమార్, కెవి శ్రీనివాసులు, వల్లెప్ప, కృష్ణమూర్తి, మహేంద్ర, లక్ష్మీపతి, గోనుగూరు, పైపాళ్యం, నడిమూరు భక్తులు పాల్గొన్నారు.

## ద్రవిడ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త



తమ డిమాండ్ల సాధనకు 41 రోజులుగా సమ్మె చేస్తున్న ద్రవిడ వర్సిటీ తాత్కాలిక ఉద్యోగులు గురువారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. నలభై రోజులుగా తమకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతుంటే వర్సిటీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నాలుగు నెలల వేతనాలను చెల్లించడంతో పాటు 12 నెలల అరియర్లు, సిఎఫ్ఎంఎస్ ద్వారా వేతనాల చెల్లింపు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## 12న వాలంటీర్లకు వందనం కార్యక్రమం

శాంతిపురం, జూన్ 8 ప్రభాతవార్త

శాంతిపురం మండలంలో పనిచేస్తున్న వాలంటీర్లకు పురస్కారాలు అందించేందుకు గాను ఈనెల 12వతేది చౌడంపల్లిక్రాస్‌వద్దవాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ హేమమాలిని తెలిపారు. ఈ కార్యక్రమంకు ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, కార్యదర్శులు తప్పక హాజరు కావాలని కోరారు.

# గెలుపే లక్ష్యంగా కలసికట్టుగా ముందడుగు

- జిడినెల్లూరు 'దేశం' నియోజకవర్గ ఇన్‌ఛార్జీ

పాలసముద్రం, జూన్ 8 ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు సిఎంగా చేయడానికి నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలని జిడినెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ థామస్ పిలుపునిచ్చారు. జిడినెల్లూరు నియోజకవర్గ దేశం ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన థామస్ నియోజకవర్గ పర్యటనలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను కలుసుకోవడానికి గురువారం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబుతో కలిసి చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. పార్టీని గెలుపు తీరం చేర్చడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిడినెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య, ప్రధాన కార్యదర్శి ఆరుళ్‌నాథన్, పాలసముద్రం మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, యువత అధ్యక్షుడు సోమశేఖర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శివరాజు, కోశాధికారి విజయకుమార్, నియోజకవర్గ నాయకులు తంగరాజ్, రంజిత్‌కుమార్, రవియాదవ్, వెంకటేష్‌నాయుడు, నారాయణస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జీ థామస్ మాట్లాడుతూ జిడినెల్లూరు

## క్యాబినెట్ నిర్ణయం పట్ల ప్రభుత్వ ఉద్యోగుల హర్షం



పలమనేరు, జూన్ 8, ప్రభాతవార్త:

ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ తీసుకొన్న పలు నిర్ణయాల పట్ల పలమనేరు ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల సర్వీస్ సెంటర్ సమన్వయ కమిటీ హర్షం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన కమిటీ సమావేశంలో కన్వీనర్ సోమ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోకుండా ఉంటున్న సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారంచూపడం శుభపరిణామమన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, గడువుకు ముందే 12వ పి.ఆర్.సి ఆమోదం తెలపడం వివిధ విభాగంలలో 6840 కొత్త పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్ డి.ఎ, పిఆర్‌సి బకాయిల మొత్తాలు చెల్లింపుకు ముందస్తు తేదీలను ప్రకటిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.కుమార్, రోషన్ ఆలీ, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పని చేసే వారికి మస్టర్లు వేయండి

వాకాడు, జూన్ 8, ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారికి మస్టర్లలో పెండెంట్స్ వేయాలని, రానివారికి మస్టర్లు వేసే చర్యలు తప్పవని ఉపాధి హామీ సిబ్బందికి తెలిపారు. గురువారం ఎంపిపి కార్యాలయంలో వాకాడు సొసైటీ అధ్యక్షులు కోడలవలూరు దామోదర్ రెడ్డి, ఎంపిడిఓ గోపినాథ్ ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం జరిగింది. సమావేశంలో దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా పంచాయితీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీల్డ్ అసిస్టెంట్‌లో రోజు వారి జాబ్ కార్డు పనులు చేయించి వచ్చిన వారికే మస్టర్‌లో అటెండెన్స్ వేయాలన్నాని అక్కడ ఏమని ఇబ్బంది జరిగితే వెంటనే కార్యాలయం దృష్టికి తీసుకురావాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆయన హెచ్చరించారు. మండలంలోని కొన్ని ప్రాంతాలలో ఎవరైనా అడిగితే నా దృష్టికైనా తీసుకురావాలని తెలియజేసారు. అలాగే మండలంలోని పండ్ల తోట్ల పెంపకం కింద మూడు ఎకరాలు టార్కెట్ ఇచ్చారని, అవసరమైతే ఉపాధి హామీ పనులు అన్ని ఊర్లలో ప్రజలకు అవసరమయ్యే పనులు చేయాల్సిందిగా సూచనలు ఇచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు కరెక్ట్‌గా పని చేస్తే ఎవరికి భయపడద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ విజయ, ఈసి ఖలీల్, టెక్నికల్ అసిస్టెంట్లు, పీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ ఇసుకపై టెలికాన్ఫరెన్స్

వాకాడు, జూన్ 8, ప్రభాతవార్త

గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్ కుమార్ గురువారం టెలికాన్ఫరెన్స్ ద్వారా కాలనీ ఇళ్ళకి ఇసుక పంపిణి పై సూచనలు, సలహాలు అందజేసారు. కలెక్టర్ ప్రత్యేక పర్మిషన్ ఇవ్వమని తెలియజేసినందున మండల టీంతో ఏర్పడి ఎవరైతే ఇల్లు కడుతున్నారో వారికి మూడో ఆర్డర్ స్ట్రిమ్ కింద వాకాడులోని బసమ్మ కండ్రిగ వద్ద పులి కాలువలో ఇసుక ఇచ్చుటకు అనుమతి ఇచ్చారని, దీంట్లో భాగంగా కొన్ని సూచనలు అమలు చేయమన్నారని అన్నారు. ప్రతి టాక్టర్‌కు జిపిఎస్ ఉండాలని, అదే విధంగా టైమింగ్ ఇవ్వాలని, ఇసుక కోసం వెళ్లేటప్పుడు డ్రాక్టర్లకు జిపిఆర్ఎస్ పెట్టుకొని వెళ్లాలన్ని ఆర్డిఓ తెలిపారు. కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎంపిడిఓ గోపీనాథ్, తహశీల్దార్ నరసింహారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్, సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న లక్ష్మి, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## తీరప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తాం

కోట, జూన్ 8 ప్రభాతవార్త

కోట మండలం కొత్తపట్నం పంచాయతీలోని ఏడు గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ భవాని, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ సత్తార్ హుస్సేన్ తెలిపారు. గురువారం కొత్తపట్నం గ్రామంలో అధికారులు, ఇంజనీర్లు పర్యటించారు. ఆ మేరకు పంచాయతీ పరిధిలోని యమదిన్నెపాలెం, కొత్తపట్నం, గున్నంపడియ, శ్రీనివాససత్రం, వావిళ్లదొరువు, పెదగోవిందుపల్లి గ్రామాల్లో తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొని ఉందని ఆ గ్రామ ఉపసర్పంచ్ ప్రసాద్‌గౌడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో భూగర్భ జలాలు ఇంకిపోతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని అక్కడి ప్రజలు కోరారు. ఈ సమస్యను ఆర్డీఓ దృష్టికి తీసుకెళతామని అధికారులు తెలిపారు. అయితే వాల్టా చట్టాన్ని కొందరు రైతులు దుర్వినియోగం చేస్తూ ఎకరా ఎకరాకి బోర్లు వేస్తున్నారని మరికొంతమంది ఆరోపించారు. ఉయ్యాలమ్మ చెరువు నుంచి సజావుగా గతంలో నీటి సరఫరా జరిగేదని, ప్రస్తుతం భూగర్భజలాలు ఇంకిపోవడంతో బోర్ల ద్వారా నీరు రావడం లేదని చెప్పారు. తహశీల్దార్ పద్మావతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ హేమంత్‌కుమార్ ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వరప్రసాదరావు



గూడూరు, జూన్ 8 ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని సిఆర్‌రెడ్డి కల్యాణ మండపంలో గురువారం 24 సొసైటీ ఛైర్మన్ అట్లా శ్రీనివాసులురెడ్డి, గోమతిల వివాహం జరిగింది. ఈ కార్యక్రమానికి గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావుతో పాటు స్థానిక వైసీపీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## దాతల సహకారంతో శ్మశాన వాటికను అభివృద్ధి చేస్తాం

కోట, జూన్ 8 ప్రభాతవార్త

కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలోని శ్మశాన వాటికను దాతల సహకారంతో అభివృద్ధి చేస్తామని ఆ గ్రామ వైసీపీ యువనాయకుడు నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి చెప్పారు. గురువారం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలోని శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. దాతలు 1.90 లక్షల రూపాయలు అందజేస్తారని, మరో రెండు లక్షల రూపాయలు మండల పరిషత్ నిధుల నుంచి మంజూరు చేసేందుకు ఎంపిడిఓ భవాని ముందుకొచ్చారని తెలిపారు. గ్రామస్థులు, దాతల సహకారంతో శ్మశాన వాటికలో చెట్లు, మంచినీటి కోసం బోర్లు, షెడ్లు ఏర్పాటు చేస్తామని హరిశ్చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మారెళ్ల భవాని, సొసైటీ ఛైర్మన్ పెనుబోలు శ్యాంప్రసాద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నేదురుమల్లి హరిప్రసాద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా దువ్వూరి జన్మదిన వేడుకలు

సూళ్లూరుపేట, జూన్ 8 ప్రభాతవార్త

శ్రీచెంగాళమ్మ ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముఖ్య అతిథిగా హాజరై తిరునాళ్ల ప్రారంభం రోజున ఛైర్మన్ బాలచంద్రారెడ్డి పుట్టినరోజు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మణ్ణి ఆశీస్సులు ఆయనకు పుష్కలంగా అందాలని, తిరునాళ్లను విజయవంతం చేసేందుకు ఆయనకు అమ్మణ్ణి అభయం అందజేయాలని సంజీవయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, జెట్టి వేణుయాదవ్, మీజూరు రామకృష్ణారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కళత్తూరు రామ్మోహన్‌రెడ్డి, ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు కర్లపూడి సురేష్‌బాబు, ఎంఎం పద్మజ, మాజీ ట్రస్టుబోర్డు సభ్యురాలు ముంగర అమరావతి, బండి సునీత, ఎన్.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమంలో దువ్వూరు పుట్టినరోజు వేడుకలు

దొరవారిసత్రం, జూన్ 8 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండలం కుప్పారెడ్డిపాలెం గ్రామం సమీపంలోని నిరాశ్రయుల ఆశ్రమంలో గురువారం చెంగాళమ్మ ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డిన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి 61వ పుట్టినరోజు సందర్భంగా ఏకొల్లు సర్పంచ్ ఆవుల బ్లెస్సీ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆశ్రమంలోని 98 మంది నిరాశ్రయులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేసి వారితో ప్రజాప్రతినిధులు, డిబిఆర్ యువసేన సభ్యులు పాల్గొని వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత, మండల ఉపాధ్యక్షుడు దువ్వూరు గోపాల్‌రెడ్డి, ఎంపిటిసి దొరస్వామి, వైసీపీ నాయకులు అనిల్‌కుమార్, వేమిరెడ్డి, మణి తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమానికి ఫ్యాన్ వితరణ

గూడూరు, జూన్ 8 ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని అడివి కాలనీలోని గాడ్ గ్రేస్ సొసైటీ అనాధాశ్రమంలో గురువారం అనాధ పిల్లల మధ్య బెస్ట్ ఫ్రెండ్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ జన్మదిన వేడుకలు గురువారం జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు, పిల్లలకు కేక్ కట్ చేసి మిఠాయిలు, కేక్ పంచిపెట్టారు. ఆశ్రమానికి సీలింగ్ ఫ్యాన్ అంజదేశారు. అనంతరం ఆత్మకూరు సురేష్ మాట్లాడుతూ పిల్లలకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. పిల్లలు బాగా చదువుకొని విద్యావంతులై పదిమందికీ సేవ చేయాలని కోరారు. వృద్ధులు, పిల్లలు కలిసి గాడ్ గ్రేస్ సొసైటీ అనాధ శరణాలయం తరపున ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లిం మైనార్టీ నేత అబ్దుల్ సయ్యద్ గఫూర్, గాడ్ గ్రేస్ సొసైటీ నిర్వాహకులు కూరపాటి రవీంద్రబాబు, సురేష్, కిషోర్‌కుమార్, నిరంజన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సంజీవయ్య

ఓజిలి, జూన్ 8 ప్రభాతవార్త



ఓజిలి మండలానికి చెందిన వైసీపీ యువనేత బట్టా అనిల్ సోదరుడు ఓజిలి మండల వైసీపీ యువత అధ్యక్షుడు బట్టా పృధ్వీకృష్ణ వివాహానికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నేతలతో కలిసి హాజరయ్యారు. నాయుడుపేట పట్టణంలోని కెఎంఆర్ కన్వెన్షన్ హాలులో గురువారం ఈ వివాహం జరిగింది. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఇంకెంత కాలం ఈ నిరీక్షణ

ఏళ్ళు గడుస్తున్నా అందని నష్టపరిహారం ...జాతీయ రహదారి విస్తరణపై బాధితుల వేదన



చంద్రగిరి, జూన్ 8 ప్రభాతవార్త:

పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి విస్తరణ నష్టపరిహారానికి ఇంకెంత కాలం నిరీక్షించాలంటూ బాధితులు నిలదీస్తున్నారు. కూలీనాలీ చేసి కూబెట్టుకుని దాచుకున్న డబ్బులతో కొనుగోలు చేసిన ఇంటి స్థలం జాతీయ రహదారి విస్తరణకు తీసుకున్నప్పటికీ నష్ట పరిహారం చెల్లించడానికి (2017 నుండి) అనేక ఏళ్ళు గడుస్తున్నా ఇంకెంత కాలం నిరీక్షించాలంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ అధికారుల నుండి పంపబడిన నివేధికల స్థానంలో ఎన్‌హెచ్ అధికారులు పంపిస్తున్న ప్రతిపాదనలకు వ్యత్యాసం వస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. అప్రువల్ నివాస స్థలం అయితే అడుగులలో చెల్లించాల్సిన మొత్తాన్ని గజాలలో చెల్లించడం, అదేవిధంగా కమర్షియల్ భూములకు చెల్లించాల్సిన మొత్తాన్ని వ్యవసాయ భూములకు చెల్లించే విధంగా నగదు బదిలీ చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నట్లు బాధితులు వాపోతున్నారు. సదరు పొరబాట్లను సవరించి బాధితులకు అందవలసిన వాస్తవిక పరిహార వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేధించాల్సిన ఎన్‌హెచ్ అధికారులు కనీసం స్పందించడం లేదంటున్నారు. ఏళ్ళ తరబడి తిరుపతి బాలాజీ కాలనీలోని ఎన్‌హెచ్ కార్యాలయానికి కాళ్ళరిగేలా తిరుగుతున్నప్పటికీ పరిహారం మాత్రం అందడం లేదంటున్నారు. ఎప్పుడు వెళ్ళి అడిగినా అధికారులు మీ ఫైల్ చిత్తూరుకు పంపించాము వస్తుందని చెప్పడం పరిపాటిగా మారిందంటున్నారు. రెవెన్యూ, ఎన్‌హెచ్ అధికారుల సమన్వయ లోపం కూడా పరిహారం చెల్లింపు జాప్యానికి ఒక కారణంగా వాపోయారు. ఒకదశలో బాధితులకు పరిహారం చెల్లించడంలో, భూ సేకరణలోనూ కలెక్టరు, జాయింట్ కలెక్టర్ల వైఫల్యం చెందారనే విధంగా దేశ రాజధానికి ఫిర్యాదులు వెళ్ళినట్లు తెలిసింది. ఇకనైనా బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని సత్వరంగా చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## చంద్రబాబును కలిసిన సత్యవేడు తెదేపా ఇన్‌ఛార్జి డా.హెలెన్

నాగలాపురం, జూన్ 8, ప్రభాతవార్త:



సత్యవేడు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి డాక్టర్ హెలెన్, మాజీ ఎమ్మెల్యే హేమలతలు గురువారం మంగళగిరి క్యాంప్ కార్యాలయంలో అధినేత నారా చంద్రబాబునాయుడును కలిశారు. ప్రస్తుత నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై అధినేత చంద్రబాబు, సత్యవేడు ఇన్‌ఛార్జి డా.హెలెన్, మాజీ ఎమ్మెల్యే హేమలతతో ముఖాముఖి సమీక్ష జరిపినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతానికి చేయాల్సిన కృషి నాయకుల పనితీరు, వ్యవహారాలపై సుధీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. అధిష్ఠానం ఆదేశాలను పాటిస్తూ ప్రజలతో మమేకం కావాలని, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలని రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలతో, నాయకులతో కలుపుగోలుగా పని చేయాలని అధినేత సూచించినట్లు వారు తెలిపారు. తెదేపా నాయకులు మదనంబేడు నరేంద్రబాబు, నారాయనవనం గిరిబాబులు కూడా ఇన్‌ఛార్జితో కలిసి అధినేతకు ఇక్కడి పార్టీ పరిస్థితులను వివరించారు.

## ఇళ్ళ నిర్మాణాలకు రుణాలు మంజూరు- కమీషనర్

చిత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త:

జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన సహాయ సహకారాలను లబ్దిదారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు. కమీషనర్ డాక్టర్ జె.అరుణ గురువారం 47వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ లబ్దిదారులతో ఇళ్ళ నిర్మాణాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ కాలనీలో ఇంటి స్థలాలు పొంది పునాదులు పూర్తి చేసిన లబ్దిదారులు మిగిలిన ఇళ్ళ నిర్మాణాలను జులై నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. దీనికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు అదనంగా రుణాలు మంజూరు చేస్తామన్నారు. 47వ డివిజన్ పరిధిలోని 56 మంది లబ్దిదారులకు మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ అక్కడికక్కడే ఇళ్ళ నిర్మాణాలకు రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకొన్నారు.

# విజేతలకు "టీమ్ చేగు" నగదు పురస్కారం

## ఆముదాలకోన 11' జట్టుపై చంద్రగిరి మురళి 11' జట్టు విజయం

చంద్రగిరి, జూన్ 8 ప్రభాతవార్త:
చంద్రగిరి వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ మండల స్థాయి పోటీలలో విజయం సాధించిన చంద్రగిరి మురళి 11' జట్టుకు చంద్రగిరి టీమ్ చేగు తరపున వైసిపి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చేగు ప్రశాంత్ గుప్తా చేతుల మీదుగా రూ.10,116/-లు నగదు పురస్కారం అందజేసి అభినందనలు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోని గ్రామీణ క్రీడాకారులలో దాగినవున్న క్రీడానైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా ఎంఎల్ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గత నెల 14న చంద్రగిరి వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ (చంద్రగిరి ఐపిఎల్) ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో గురువారం జరిగిన మండల స్థాయి పోటీలలో ఆముదాలకోన 11' జట్టు, చంద్రగిరి మురళి 11' జట్టు తలపడ్డాయి. ఇందులో టాస్ గెలిచిన మురళి 11' జట్టు మొదట ఫీల్డింగ్ ఎంచుకున్నారు. సమర్ధవంతమైన ఫీల్డింగ్‌తో



కేవలం 46 పరుగులకే ప్రత్యర్ధి జట్టును కట్టడి చేశారు. ఆపై బ్యాటింగ్‌కు దిగిన మురళి 11' జట్టు ఓపెనర్లు కేశవరెడ్డి, రూప్‌కుమార్ రెడ్డి సునాయాసంగా విజయం సాధించారు. ఈ సందర్భంగా జట్టుకు ఎంఎల్ఏ తరపున ట్రోఫీతో పాటు రూ. లక్ష నగదు బహుమతి లభించింది. చంద్రగిరి జట్టు విజయం సాధించడం పట్ల టీమ్ చేగు బృందం హర్షం వ్యక్తం చేశారు. ఎంఎల్ఏ స్ఫూర్తితో క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా టీమ్ చేగు తరపున రూ.10,116/-లు నగదు పురస్కారం అందజేశారు. జట్టు విజయం పట్ల కెప్టెన్ కేశవరెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి, కొత్తపేట, చాకలివీధికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు రాయదుర్గం మురళి ఏడాది క్రితం అనారోగ్యం మృతి చెందినట్లు తెలిపారు. ఆయన జ్ఞాపకార్థం చంద్రగిరి మురళి 11' జట్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విజయాన్ని మురళికి అంకితమిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, టీమ్ చేగు బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డివీధి నాగరాజ, ఉగ్రాణం గురుమూర్తి రెడ్డి, ఆది నారాయణ రెడ్డి, గుణసాయి, విష్ణు, పాలపాటి వినోద్‌కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ

- మాజీ మంత్రి చింతామోహన్



రేణిగుంట, జూన్ 8 ప్రభాతవార్త:
భారతదేశాన్ని అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ అన్నారు. రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రభంజనంతో కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవడం బీజేపీని అయోమయంలో పడేసిందన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడగల శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని గుర్తు చేశారు. దేశ ప్రజలు రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. కర్ణాటకలో మాదిరి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో, కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడుచేసినఅభివృద్ధిప్రజలకుతెలుసునన్నారు.తెలంగాణరాష్ట్రంలోవైఎస్‌షర్మిల కాంగ్రెస్ పార్టీతోపొత్తుపై ప్రస్తావించగా ఎట్టి పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలతో పొత్తు ఉండదని అవసరమైతే వామ పక్షాలతో కలుస్తామన్నారు. రేణిగుంటమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.ఆర్.రాజన్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో లక్ష్మీపతిరెడ్డి



రేణిగుంట, జూన్ 8 ప్రభాతవార్త:
రేణిగుంట మండలం విప్పమానుపట్టెడ గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మీపతిరెడ్డి మానవసేవే మాధవ సేవగా భావించి సమాజ సేవ చేయాలన్న సంకల్పంతో తన తండ్రి పేరు శాశ్వతంగా నిలిచిపోవాలన్న ఉద్దేశంతో వేమారెడ్డి సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీని స్థాపించారు. సొసైటీ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతో మంది పేద రోగులకు వైద్య పరీక్షలతోపాటు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. విద్యార్థులకు క్రీడా పట్ల ఆసక్తి పెంచడానికి క్రీడా సామాగ్రి అందజేసి వారిని చెడు వ్యసనాలకు దూరం చేస్తున్నారు. పేద బాలింత మహిళలకు సీమంతాలు చేయడమే కాకుండా ఆడపడుచులకు ప్రతి ఏటా ఆడపడుచు సారె పసుపు కుంకుమలు చీర, జాకెట్లు ఇస్తున్నారని, పేద విద్యార్థులకు ప్రతిసంవత్సరం విద్యా సామగ్రి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. లక్ష్మీపతిరెడ్డి సామాజిక సేవతో పాటు పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగిపోతున్నారు. దివంగతులైన తన తండ్రి పేరు చిర స్థాయిగా ఉండడం కోసం చేస్తున్నట్లు ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు.

## సచివాలయ విధులతో బాటు శుభ్రత పాటించండి

కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూన్ 8, ప్రభాతవార్త
సచివాలయ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించడంతో బాటు కార్యాలయాన్ని శుభ్రంగా వుంచుకోవాలని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి నగర పరిధిలోని 5 డివిజన్ 1,2 సచివాలయాలను కమిషనర్ హరిత, కార్పొరేటర్ పుల్లూరు అమరనాధ రెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ కార్యాలయానికి పనిపై వచ్చే ప్రజలతో ఓపికగా, అర్ధమయ్యేలా మాట్లాడాలని, ప్రభుత్వ పథకాల గురించి విపులంగా వివరించాలన్నారు. అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలన్నారు. శానిటేషన్ విషయంలో ఎప్పటికప్పుడు ప్రజలని చైతన్యవంతం చేయాలని తడి, పొడి చెత్తలను వేరు వేరుగా అందించేలా చూడడంతో బాటు, క్రమం తప్పకుండా యూజర్ చార్జీలు సకాలంలో వసూళ్ళు చేయాలన్నారు. యూజర్ చార్జీలు వసూలు చేసే బాధ్యతను వాలంటీర్లపైకి వదిలేయకుండా శానిటేషన్, సెక్రటరీ, అడ్మిన్లు కూడా పర్యవేక్షించాల్సిందేనని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత స్పష్టం చేసారు. కార్పొరేటర్ అమరనాధ్ రెడ్డి మాట్లాడుతూ తమ వార్డుకు ఆధార్ సెంటర్ మంజూరు అయిందని చెబుతూ, ఆధార్ సెంటర్ నిర్వహణకు సచివాలయం ముందర ఒక రూము ఏర్పాటు చేయించాలని చెప్పడంతో, పరిశీలిస్తామని కమిషనర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామ్మోహన్ రెడ్డి, అడ్మిన్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

నగరి, జూన్ 8 ప్రభాతవార్త:



నగరి పట్టణంలోని ఒకప్రైవేటు పాఠశాలలో పుష్పాంజలి అయ్యప్ప శబరిమల సేవా సంఘం వారు నిర్వహించిన ఉచిత కంటి, గుండె సంబంధిత పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం నిర్వహించిన ఈ శిబిరం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. సుమారు వంద మందికి ఈసీజీ, 150 మందికి ఏకో పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కంటి వైద్య పరీక్షల్లో 20 మంది ఆపరేషన్ నిమిత్తం ఎంపిక చేశారు. శబరిమల అయ్యప్ప ఆలయ మేల్‌సాంతి(అర్చకులు) ఈ వైద్య శిబిరానికి విచ్చేసి నిర్వాహకులను ఆశీర్వదించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పుష్పాంజలి, అయ్యప్ప శబరిమల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస కదిర్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు గూడువాంజేరి మూర్తి, కౌన్సిలర్లుమోహన్‌రాజు, దయానిధి, మునికృష్ణారెడ్డి, స్థానిక అయ్యప్ప సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దారి దోపిడి కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

శ్రీకాళహస్తి, జూన్ 8 ప్రభాతవార్త
తిరుపతిజిల్లా శ్రీ సిటి హైటెక్ పోలీసు స్టేషన్ పరిధిలో దారి దోపిడి కేసుకు సంబంధించి వరదయ్యపాళెం పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులో తీసుకొని రెండు ద్విచక్రవాహనాలను, రూ.3500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నెల 6వ తేది శ్రీకాళహస్తి లాంకో కంపెనీ నుంచి చెన్నైకు లారీలో పార్థీవన్ అనే వ్యక్తి పౌడర్ని తరలిస్తుండగా సత్యవేడు మండలం రాళ్ళకుప్పం సమీపంలో అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ముగ్గురు దుండగులు దారి కాచి ఆతన్ని కొట్టి ఆతని వద్ద ఉన్న రూ.5వేలు నగదు అపహరించుకుపోయినట్లు ఫిర్యాదు అందిందన్నారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు అమాసరెడ్డి కండ్రిగకు చెందిన యువకులుగా గుర్తించామన్నారు. ఆ గ్రామానికి చెందిన ధనుష్, పెద్ద ఈటిపాకంకు చెందిన చరణ్, తడ బొలింగాల పేటకు చెందిన నవీన్ అనే ముగ్గురు జట్టుగా చేరి దోపిటీలు చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఈ మేరకు ప్రణాళిక ప్రకారం పరిశీలనలు జరిపి ముగ్గురు నిందితులను రాచకండ్రిగ బస్ స్టాండ్ వద్ద అదుపులోకి తీసుకొని రెండు ద్విచక్రవాహనాలు రూ.3500ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వీరిని నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు వివరించారు.

## వైస్ ఎంపిపి ఎన్నిక వాయిదా

విజయపురం, జూన్ 8 ప్రభాతవార్త :
విజయపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం పది గంటలకు రెండో వైస్ ఎంపిపి కోసం నిర్వహించిన ఎన్నిక వాయిదా పడినట్టు రిటర్నింగ్ అధికారి రత్నాకర్‌రెడ్డి తెలిపారు. రెండో వైస్ ఎంపిపి ఎన్నికకు దరఖాస్తు చేసుకునేందుకు ఎవరూ రాకపోవడంతో శుక్రవారానికి వాయిదా వేశామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రసాద్, ఎఎస్ఐ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలికి డాక్టరేట్ డిగ్రీ



తిరుపతి(విద్య), జూన్ 8, ప్రభాతవార్త
స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు టంగుటూరి నాగలక్ష్మికి తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వారు డాక్టరేట్ డిగ్రీ ప్రకటించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వల్లూరు నీరజ తెలియజేసారు. తక్కువ చోటు లోనే ఎక్కువ సమాచారాన్ని సురక్షితంగా పంపించడం కోసం నెట్వర్కుకి ఏ విధంగా శిక్షణ ఇవ్వాలి అనే అంశం పై శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్సు ఆచార్యులు డా. ఎస్. జ్యోతి పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన పీహెచ్‌డి సిద్ధాంత గ్రంథానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వారు డాక్టరేట్ డిగ్రీ ప్రకటించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఒక వైపు కళాశాలలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే విజయవంతంగా పీహెచ్‌డి పట్టం కోసం పరిశోధన పూర్తిచేసినడాక్టర్‌నాగలక్ష్మిని ప్రిన్సిపల్, కళాశాలఅధ్యాపకులు, కార్యాలయసిబ్బందిఅందరూ అభినందించారు.

## రైల్వేఘటన బాధాకరం-వెయ్యిమందికి పైగా మృతి

-మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్




తొట్టంబేడు, జూన్ 8 ప్రభాతవార్త
ఒడిస్సా పాపం బిజెపిదే అని, రైల్వేల ప్రైవేటీకరణే ప్రమాదానికి కారణం అని తిరుపతి మాజీ ఎంపి, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లోవిలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనేశ్వర్ రైల్వేఘటనలో సుమారు 1000మందికి పైగా మృతిచెందితే కేంద్రప్రభుత్వం కేవలం 300మంది మాత్రమే మృతిచెందారని చెప్పడం బాధాకరం అన్నారు. రాత్రికి రాత్రే మృతదేహాలను బయటి ప్రాంతాలకు తరలించి కాల్చివేశారని దుయ్యబట్టారు. బిజెపి నేత జెపి నడ్డాకు ఒరిస్సాలో నడ్డివిరిగిందన్నారు. రైల్వేలను ప్రైవేటీకరించవద్దని కోరారు. సుమారు 3లక్షలు ఉద్యోగాలు ఉన్నాయని, సిగ్నలింగ్ వ్యవస్థలో సుమారు 50వేల ఉద్యోగాలు ఉన్నాయన్నారు. బాలాసోర్‌లో ఏమీ తెలియని వారిని పనిలో పెట్టుకున్నారని విమర్శించారు. రైల్వే ప్రమాదం కాదని, కేంద్ర ప్రభుత్వం దీనికి పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. సమావేశంలో ఆయనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి రావణన్, ఎస్సీ, ఎస్టీ సెల్ జిల్లా కన్వీనర్ కూలిరవికుమార్, తిరుపతి సిటీ అధ్యక్షులు గోపి, యువత అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఆలయ కుంబాభిషేకం

ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్), జూన్ 8 ప్రభాతవార్త



ఏర్పేడుమండలం పెనుమల్లం గ్రామంలో గ్రామస్థులు బాల పోలేరమ్మకు నూతన ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయ కుంబాభిషేకం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా స్థానిక ఆచారాల మేరకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శక్తి ఆలయం కాబట్టి అక్కడి ఉదయం నుంచి పొంగళ్ళు నిర్వహించారు. గ్రామస్తులు బాలపోలేరమ్మ ఆలయం కుంబాభిషేకం సందర్భంగా భారీ ఎత్తున జంతుబలులు ఇచ్చారు. ఇంటింటా జాతర అన్నట్లు మారింది. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి హాజరయ్యారు. తరువాత గ్రామానికి చెందిన కల్లూరు సుధాకర్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను పవిత్రారెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమాల్లో జడ్‌పిటిసి తిరుమలయ్య, సర్పంచ్ చెంచులక్ష్మీ, కోఆప్షన్ సభ్యులు భక్తి శెట్టి, రాజశేఖర్‌రెడ్డి, రమేష్, ప్రసాద్, విజయ్, మోహన్, చంద్రమౌళిరెడ్డి, కేశవులురెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వడమాలపేట, జూన్ 8 ప్రభాతవార్త :



పుత్తూరుకు చెందిన ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వడమాలపేట మండలం పాదిరేడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. అసోసియేషన్ ప్రతినిధి కోనేటి రవిరాజు, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు రావిళ్ల మాధవనాయుడు ఆధ్వ ర్యంలో తిరుపతికి చెందిన అస్టర్ నారాయణాద్రి హాస్ప టల్ వైద్యులు డాక్టర్ ఖలీల్ శిబిరంలో 250 మందికి వైద్య చికిత్సలు చేశారు. ముఖ్యంగా గుండె సంబం ధిత ఇసిజి, బిపి, ఇంకా షుగర్, చెవి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చుక్కా మునెమ్మ, వైస్ సర్పంచ్ బత్తయ్య, ఇంకా బాలకృష్ణ యాదవ్, ఎంఎల్‌హెచ్‌పి రత్నకుమారి, ఆశా సిబ్బంది, గ్రామ సభ్యులు లక్ష్మీ, సుధాకర్, సుధారాణి, రాధిక, విజయ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ సేవలో గాలి భానుప్రకాశ్

విజయపురం, జూన్ 8 ప్రభాతవార్త :



మండలంలోని కళియంబాకం, గొల్లకండ్రిగ, గంగమాంబాపురం గ్రామాల్లో గంగమ్మ జాతరలు గురువారం వైభవంగా జరిగాయి. గ్రామాల్లో వీధులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేప తోరణాలు కట్టారు. తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాశ్ అమ్మవారికి పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. పలువురు భక్తులు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## పోటీ పరీక్షల శిక్షణకు జాతీయ స్థాయిలో అగ్రగామి విశ్వం

ఏపిఆర్‌జేసి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులతో విశ్వం సంచలన విజయం

రాష్ట్ర స్థాయిలో 10 లోపు 9 ర్యాంకులు సాధించిన ఏకైక విద్యా సంస్థ విశ్వం

తిరుపతి (విద్య), జూన్ 8, ప్రభాతవార్త
రాష్ట్ర స్థాయిలో 2023 విద్యా సంవత్సరంలో ఏపిఆర్‌జెసి ప్రవేశానికి మే 20వ తేదిన నిర్వహించిన ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాల్లో తిరుపతి విశ్వం విద్యా సంస్థలో శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులతో పాటు వివిధ విభాగాల్లో 10 లోపు 9 ర్యాంకులు సొంతం చేసుకుని విశ్వం విద్యా సంస్థలకు తిరుగులేదని నిరూపించారు. ఆర్. తనూజా, ఎం. భువనేశ్వర్ రెడ్డి రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు సాధించారు. టి. వర్షా, కె. లక్ష్మణ వర్మ రాష్ట్ర స్థాయి ద్వితీయ ర్యాంకులు, బి. భువనేశ్వరి, సిద్ధార్ధ రాష్ట్ర స్థాయి తృతీయ ర్యాంకులు సాధించారు. పి. సౌమ్య శ్రీ రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ కార్యంక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం ఆనవాయితీగా మారిందని తెలిపారు. గత 33 సంవత్సరాలుగా సంచలన ఫలితాలు సాధించి రికార్డులు తిరిగి రాయడం తమ విద్యార్థుల ఫలితాలతో సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ విద్యే ప్రథమ ద్యేయంగా బోధిస్తున్నటువంటి అధ్యాపక బృందానికి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు సంస్థ అధినేత కృతజ్ఞతలు తెలియజేసారు. స్ఫూర్తిదాయకమైన విద్యను అందిస్తూ విజయ సాధనకు తోడ్పడటం విశ్వం విద్య సంస్థలకు సాధ్యం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాధ రెడ్డి, సాయి గణేష్, స్కూల్ అధినేత చెంచు రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు.

# తిరుపతి డివిజన్

## ముస్లింపేట పీర్ల చావిడి నిర్మాణానికి రూ.50వేలు విరాళం

తిరుపతిరూరల్, జూన్ 8 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ కాలూరు సమీపంలోని ముస్లింపేట మసీదు ఆవరణలో 'పీర్ల చావిడి' నిర్మాణానికి సి.మల్లవరం పంచాయతీకి చెందిన మనోహార్ చౌదరి రూ.50వేల రుపాయాల విరాళాన్ని ప్రకటించారు. మనోహర్ చౌదరికి ప్రకటించిన విరాళాన్ని ముస్లిం పెద్దలు అబ్దుల్, చాంద్ బాషా, ఎస్.షావల్లీ, పరేషా, రసూలకు అందజేసారు. ఈ సందర్భంగా మనోహర్ చౌదరి మాట్లాడుతూ ముస్లిమ్స్ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్దలతో పవిత్రంగా పీర్ల పండగను జరుపుకుంటారని, పీర్ల చావిడికి విరాళం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ పంచాయతీలో విరాళాలు ఇచ్చే దాతలు ఉన్నారని, అందరి సాయం పొంది మసీదును ఆధునీకరించాలని సూచించారు.

## మావారు మాస్టారు 12న ప్రారంభం

తిరుపతి, జూన్ 8ప్రభాతవార్త:




తెలుగుప్రజలకు వినోదం పంచే జీ తెలుగు మరోసరికొత్త సీరియల్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈనెల 12వతేదీ సోమవారం నుంచి ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్ట్‌లతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన సీరియల్స్‌తో సాగనుంది. చదువుపై ఇష్టంతో నలుగురికి బోధించే టీచర్నే పెళ్ళాడాలని కలలు కనే ఓ అమ్మాయి .తన కొడుకు నలుగురికి బతకడం నేర్పించే బడిపంతులని గర్వపడే తల్లి. వారిద్దరి అంచనాలకు అందని ఉద్యోగం చేస్తూ వేదన చెందే వ్యక్తి జీవితంతో ముడిపడిన కథతో సాగే ఈ సీరియల్ మావారు మాస్టారు. ప్రేక్షకులకు తమ స్కూల్‌డేస్‌ను గుర్తుచేస్తూ మనసుకి హత్తుకునే కథనంతో సాగే మావారుమాస్టారు. జూన్ 12న ప్రారంభమై ప్రసారం కానుంది. పలువురు నటీనటులు జీ తెలుగుప్రేక్షకులను ఆకట్టుకోనున్నారు.

## ప్రవీణ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో

పారామెడికల్ కోర్సు ప్రారంభం

తిరుపతి (విద్య), జూన్ 8, ప్రభాతవార్త
ప్రవీణ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తిరుపతిలో అత్యధిక డిమాండ్ కలిగిన పారా మెడికల్ కోర్సుని ప్రారంభించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. రేషన్ కార్డు కలిగిన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజు రియంబర్స్మెంట్ చేయనుందన్నారు. అనస్థీషియా టెక్నీషియన్, డయాలసీస్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, ఎక్రే టెక్నీషియన్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, ఇమేజింగ్ టెక్నీషియన్, ఆప్తాల్మిక్ టెక్నీషియన్, ల్యాబ్ టెక్నీషియన్ వంటి రెండు సంవత్సరాల డిప్లమా కోర్సులు అందించనుంది. అత్యాధునిక పరికరాలతో మంచి నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో నిర్వహించే ఈ కోర్సులకు వంద శాతం ప్లేస్మెంట్ కూడా అందించనుందన్నారు. అడ్మిషన్లకి ఫోన్ నెంబర్ 9246994064, 9849081959 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## ఆదిపురుష్ సినిమా డైరెక్టర్, హీరోయిన్ క్రితి సనన్‌లు హింధూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు చీనేపల్లి కిరణ్ కుమార్



తిరుపతి (క్రీడా), జూన్ 8, ప్రభాతవార్త
తిరుమలలో ఈ నెల 7న బుధవారం విఐపి దర్శనం అనంతరం ఆదిపురుష్ సినిమా డైరెక్టర్ ఓం రౌత్, హీరోయిన్ క్రితిసనన్‌లు శేషవస్త్రములతో గుడి ప్రాంగణం వద్ద కౌగిలించుకుని ముద్దులు ఫ్లైయింగ్ కిస్‌లు ఇచ్చుకోవడం దారుణమైన సంఘటన అని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు చీనేపల్లి కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ హిందూ సమాజం బాధపడ్డ సందర్భం వారి పైన ఫిర్యాదు చేయడం కోసం ఎస్వీయు క్యాంపస్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా తిరుమలలో జరిగిత సంఘటన కనుక తిరుమల స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని చెప్పారు. లేదా నేరుగా ఎస్పికి ఫిర్యాదు ఇవ్వాలని సూచించారు. కనీస సంస్కారం, హిందుత్వం మీద గౌరవం లేని ఈ సినిమా వాళ్లకు విఐపి దర్శనాలు కల్పించే టిటిడి అధికారులు వాళ్లకు గుడిలో గుడి బయట ఎలా మలచుకోవాలో కూడా సూచనలు ఇచ్చి దర్శనానికి పంపిస్తే బాగుంటుందన్నారు. ఆదిపురుష్ సినిమా యూనిట్ తక్షణమే హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే నిరసన తీవ్రం చేస్తామని ఆయన అన్నారు.

## ఎస్వీయూకు ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్ కేంద్రం

ఆచార్య రాజా రెడ్డి

తిరుపతి (క్రీడ), జూన్ 8, ప్రభాతవార్త
తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఎస్ఐఈ ఎల్ఐటీ కేంద్రం రావడం పట్ల యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. రాజా రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ట్రైనింగ్, కెపాసిటీ డెవలప్మెంట్‌పై వర్కింగ్ గ్రూప్ ఆరవ సమావేశం మే 19 వ తేది అనిల్ కుమార్ పిపాల్ అధ్యక్షతన నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, 3 సంవత్సరాల కాలానికి మొత్తం రూ. 641.66 లక్షలతో ఎన్ఐఈఎల్ఐటి శిక్షణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ఈ సందర్భంగా తిరుపతిలో ముఖ్యంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి ఎన్ఐఈఎల్ఐటి సౌకర్యం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఎంపి గురుమూర్తికి విసి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్, ఆచార్య ఓ.మహమ్మద్ హుస్సేన్, సిడిసిడీన్‌అప్పారావు, ఆర్‌అండ్ డి డీన్ ఎస్. విజయ భాస్కర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి ఉచిత క్రీడాకారుల శిక్షణ శిబిరాలు

తిరుపతి ప్రెస్‌క్లబ్, జూన్ 8 ప్రభాతవార్త:



గత నెల మే 7వ తేదీన తిరుపతి అలాగే పరిసర ప్రాంతాల్లో ప్రారంభమయిన ఉచిత వేసివి క్రీడాకారుల శిక్షణ శిబిరాలు గురువారంతో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమాలు స్థానిక ఎస్జీఓ హోం నందు కరాటే మాస్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగు తున్న ఉచిత శిక్షణ శిభిరాన్ని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చీప్ కోచ్ సయ్యద్, తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డా॥యలమంచిలి ప్రవీణ్, కోశాధికారి జెవిసిహెచ్.సాయిలు సందర్శించి వారి చేతుల మీదుగా కరాటే క్రీడాకారులకు సర్టిఫికెట్లను, అలాగే రాయలసీమ కరాటే పోటీల్లో పాల్గొని పథకాలు సాధించిన క్రీడాకారలుకు మెడల్స్‌ను అందచేశారు. ఈ సందర్భంగా డా॥వై.ప్రవీణ్, సయ్యద్‌లు మాట్లాడుతూ 50 ఉచిత శిక్షణ శిభిరాల ద్వారా దాదాపు 2500 మంది క్రీడాకారులు స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు కొంత సేపు వ్యాయామం చేస్తూ క్రీడలు ఆడటం వలన వారి జ్ఞాపక శక్తి పెరుగడంతో పాటు ఉల్లాసంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు జి.అనిల్‌కుమార్, టి.ప్రసాద్, కె.వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించండి

-ఆర్టీసీ డ్రైవర్లకు డిపిటిఓ చెంగల్‌రెడ్డి సూచన

తిరుపతి ప్రెస్‌క్లబ్, జూన్ 8 ప్రభాతవార్త:



వేసివి సెలవుల్లో తిరుపతి నుండి ఇతర ప్రాంతాలకు, అలాగే ఇతర ప్రాంతాల నుండి తిరుపతికి వచ్చి పోయే భక్తులు, ప్రయాణీకలుకు సురక్షితమైన ప్రయాణాన్ని అందిం చాలని ఏపిఎస్ఆర్టీసి తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి(డిపిటిఓ) తిమ్మాడి చెంగల్‌రెడ్డి డ్రైవర్లకు సూచించారు. గురువారం స్థానిక తిరుపతి డిపో గ్యారేజీ నందు సమావేశం ఏర్పాటు చేసి డ్రైవర్లు, కండక్టర్లకు దిశ నిర్దేశం చేశారు. ప్రయాణీకులకు సురక్షితమైన ప్రయాణం అందించాల్సిన బాధ్యత నిరంతరం మనందరిపైన ఉంటుందని, అదేవిధంగా ఆదాయం పెంచుకుని ఖర్చు ఏవిధంగా తగ్గించుకోవాలో అన్న విషయంపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రాబోవు బ్రహ్మోత్సవాల దృష్ట్యా భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించడానికి గ్యారేజ్ సిబ్బంది బస్సులను సర్వాంగ సుందరంగా తయారు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా డ్రైవర్లు తిరుమల ఘాట్ రోడ్లలో టిటిడి నిర్దేశించిన సమయం ప్రకారం బస్సులు నడపాలని, ప్రమాదకర మలుపుల వద్ద అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్ చేయాలన్నారు. ఈనెల 12 వరకు ఉన్న వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని భక్తులకు మరియు సుదూర ప్రాంతాల ప్రయాణీకులకు అనుగుణంగా అవసరాన్ని బట్టి అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని తిరుపతి డిపో మేనేజర్ బాలాజికి సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ డి.రామచంద్రనాయుడు, అసిస్టెంట్ మేనేజర్(మెటీరియల్) చల్లా చంద్రయ్య, అసిస్టెంట్ మేనేజర్ వేణు, అసిస్టెంట్ ఇంజనీర్ పి.చాందిని, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# బొజ్జల కుటుంబంపై అబద్ధపు వాఖ్యలు వైకాపా నాయకులు మానుకోవాలి

శ్రీకాళహస్తి, జూన్ 8 ప్రభాతవార్త
బొజ్జలకుటుంబంపై అబద్ధపు మాటలు మానాలని వైసిపి నాయకులకు తెలుగుదేశం నాయకులకు సూచించారు. ఈసందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు తెదేపా నాయకులు మాట్లాడుతూ ఎంఎల్ఏ అవాస్తవాలు మాట్లాడడం మానేసి వాస్తవాలు చెప్పాలని దేశం నాయకులు సూచించారు. బిసిల పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రతి కౌన్సిల్‌లో వన్నెరెడ్లు కౌన్సిలర్లుగా ఉండేవారన్నారు. ఈరోజు రూ.6కోట్లు పోగొట్టుకున్నట్లు మాట్లాడిన వ్యక్తి ఆస్తులు ఎక్కడ ఉన్నాయో చెప్పాలని ఆరోపణలు చేస్తున్న వ్యక్తిని మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా, ట్రస్టుబోర్డు సభ్యుడుగా చేసింది దివంగతనేత స్వర్గీయ బొజ్జలగోపాలకృష్ణారెడ్డి అని తెలిపారు. మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారంలో వైకాపా నాయకులు తప్పుడు ఆరోపణలు గురించి వివరించడం జరిగిందన్నారు. పట్టణ తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ మాట్లాడుతూ చిట్టివేలు జయగోపాల్ తెలుగుదేశంపార్టీ లబ్ది పొందారే తప్ప



నష్టపోలేదని, జయగోపాల్‌ను స్వర్గీయ బొజ్జలగోపాలకృష్ణారెడ్డి వైస్ ఛైర్మన్‌గా, పట్టణ పార్టీ అధ్యక్షుడుగా, ట్రస్టుబోర్డు సభ్యుడుగా చేసి తగిన గౌరవం గుర్తింపు ఇచ్చారని అలాంటి వారిని అవహేళన చేసి మాట్లాడడం తగదన్నారు. తెలుగుదేశంపార్టీ హయాంలో సంపాదించిన ఆస్తులు అమ్ముకున్న జయగోపాల్ ప్రస్తుతం మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. 2019లో ఏదో లబ్ది పొందాలని ఎస్‌సివినాయుడు వద్ద చేరారని మళ్ళీ ఇప్పుడు ఆయనను వదిలి వైకాపా ఎంఎల్ఏ వద్దకు చేరారంటే జయగోపాల్ ఎంత అవకాశవాదో ప్రజలు అర్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వన్నెకుల సాధికార కమిటీసభ్యులు మిన్నల్‌రవి మాట్లాడుతూ బుజ్జిరెడ్డి, మధురెడ్డి మాట్లాడుతూ దివంగత మున్సిపల్ ఛైర్మన్ రాధారెడ్డి డబ్బుపెడితే పదవి వచ్చిందని చెప్పారని ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తే ఖర్చవుతుందని కొంత మొత్తం పార్టీ కూడా ఇచ్చిందని తెలిపారు. అనుకోకుండా రాధారెడ్డి అనారోగ్యంతో మృతిచెందారని దీన్ని కూడా రాజకీయం చేయడం నీచ సంస్కృతికి నిదర్శనం ఇచ్చారు. బిసి నాయకులు యంయస్‌రెడ్డి మాట్లాడుతూ వన్నెరెడ్లు పలువురు కష్టపడితే వారిని పక్కన పెట్టిన జయగోపాల్ కొత్తవారికి అవకాశం ఇవ్వడంలో ఆంతర్యమేమిటో ఎంఎల్ఏ చెప్పాలని ప్రశ్నించారు. బిసిల కుటుంబం బొజ్జలకుటుంబం అన్నారు. కార్యక్రమంలో కాసరం రమేష్, మిన్నల్‌రవి, యంయస్‌రెడ్డి, పోలూరుశ్రీనివాసులురెడ్డి, కిట్టు, హేమంత్, మునిరాజయాదవ్, చింతపూడి ధనంజయనాయుడు, వజ్రంకిషోర్, ప్రతాప్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి మెరుగైన విద్యుత్తు

**-వినియోగదారులకు అంతరాయాలు లేని విద్యుత్తు సరఫరా -త్వరితగతిన వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు సమీక్షా సమావేశంలో సిఎండికె సంతోష్ రావు ఆదేశం**


సమావేశంలోమాట్లాడుతున్న సిఎండికె సంతోష రావు

తిరుపతి కలెక్టరేట్, జూన్ 8 ప్రభాతవార్త : సంస్థ పరిధిలో విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన విద్యుత్తును సరఫరా చేయాలని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు అధికారులను ఆదేశించారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం సంస్థ పరిధిలోని చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో వుంచుకుని వినియోగదారులకు అంతరాయాలు లేని విద్యుత్తును సరఫరా చేయాలని సూచించారు. రైతులకు పగటిపూట 9 గంటల విద్యుత్తు సరఫరాకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. స్టోర్లలో నియంత్రికల నిల్వలు సమృద్ధిగా వున్నాయని క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నియంత్రికలు మరమ్మతుకు గురైతే రైతుల పంటలకు నష్టం వాటిల్లకుండా తక్షణమే నియంత్రికలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసిన వెంటనే సర్వీసులను మంజూరు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో విధులునిర్వహించే అధికారులు, సిబ్బంది వినియోగదారులకు నిరంతరం అందుబాటులోఉంటూ విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని ఆదేశించారు. సంస్థ పరిధిలో జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దీర్ఘకాలంగా పేరుకు పోయిన విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు ప్రాధాన్య తనివ్వాలని సూచించారు. విద్యుత్ పంపిణీ నష్టాలు ఎక్కువగా ఉన్న ఫీడర్లను గుర్తించి, నష్టాలను తగ్గించాలని ఆదేశించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు 1912 లేదా 18004251555333కు కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్కమ్ డైరెక్టర్లు వివిఎన్ బాబు, కె. శివప్రసాద రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎస్‌హెచ్ రషీద్, డివి చలపతి, కె.విజయ కుమార్‌రెడ్డి, వి.సురేస్, వై.లక్ష్మీనరసయ్య, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, ఓఎస్ శ్రీనివాసులు, జనరల్ మేనేజర్లు జానకిరామ్, రవి, సత్యనారాయణ, సురేంద్ర నాయుడు, నాగరాజు, సురేంద్ర రావు, శ్రీనివాసులు, పద్మ, రమణాదేవి, శోభావాలెంటీనా, సూపరింటెండెంట్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, మురళి, వెంకటసుబ్బయ్య, రమణ, సురేంద్ర, ఉమాపతి లతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మహాకుంభాభిషేకం



ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్), జూన్ 8 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గం ధార్మిక కార్యక్రమాలతో నిత్యం విరాలజిల్లుతుంది. ఈ నేపధ్యంలో ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేటలో భక్తుల భాగస్వామ్యంతో వల్లిదేవ సేన సమేత సుబ్రమణ్యం స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయ కుంబాభిషేకం కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలకు పేట గ్రామస్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు కదలి వచ్చారు. భక్తిశ్రద్ధలతో ఆలయ గోపురంపై ఏర్పాటు చేసిన కలశాన్ని అభిషేకం జలంతో అభిషేకించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ లలితకరుణాకర్, ఎంపిటిసి మునిరాజు, ఆలయ ధర్మకర్త నాగ మురుగమొదలి, అర్జున్‌బాబు, రోశయ్య, దొరకృష్ణ, రాజ, సుబ్రమణ్యం తదితరులు హాజరై ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకం తరువాత మూల విరాట్టుకు మొదటి అభిషేకాలు నిర్వహించారు.

## నడి రోడ్డుపై దగ్ధమైన కారు


దగ్ధమవుతున్న కారు

నగరి, జూన్ 8 ప్రభాతవార్త: రోడ్డుపై ప్రయాణిస్తున్న కారు అకస్మాత్తుగా మంటల్లో దగ్ధమైన సంఘటన నగరి పట్టణ బాలాజీ గోల్డెన్ సిటీ ముఖ ద్వారం ఎదుట చోటు చేసుకుంది. వివరాలు ఇలా.. చెన్నై రాయపేటకు చెందిన సుందరరాజ్ తన కుటుంబ సభ్యులు నలుగురిని తీసుకుని డస్టర్ కారులో గురువారం ఉదయం తిరుమలకు బయలుదేరాడు. మార్గమధ్యంలో నగరి బైపాస్ రోడ్డులో ప్రయాణి స్తుండగా ఇంజన్ బ్యానెట్ నుంచి పొగలు వచ్చాయి. బ్రేక్ వేసినా ఆగకపోవడంతో హ్యాండ్ బ్రేక్‌తో ఎలాగో ఆపిన సుందరరాజ్ బ్యానెట్ వద్దకు వెళ్లి తెరిచే ప్రయత్నం చేశారు. ఎంతకు అది రాకపోవడంతోపాటు లోపల నుంచి పొగలు ఎక్కువగా కొనసాగింది. దీంతో సుందరరాజన్ కుటుంబ సభ్యులు కారు నుంచి దిగి పరుగులు తీస్తూ దూరంగా వెళ్లిపోయారు. వారు ఊహించినట్లే కారు బ్యానెట్‌నుంచి వచ్చిన మంటలు డీజిల్ ట్యాంకుకు అంటుకోవడంతో ఒక్క సారిగా కారు నుంచి పెద్ద ఎత్తున మంటలు వచ్చాయి. అందరూ చూస్తుండగానే కారు మంటల్లో కాలిపోసాగింది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి విచ్చేసి మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. కారు ఇంజన్ ప్రాంతంలో వయర్లు రాసుకోవడంతో పుట్టి మంటే పెద్ద ప్రమాదానికి కారణమైనట్లు తెలుస్తోంది.

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్..ఆన్‌లైన్ టిక్కెట్ బుకింగ్



చంద్రగిరి, జూన్ 8 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామదేవతగా సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయంలో గురువారం నిత్యాన్నదాన ట్రస్ట్, ఆన్‌లైన్ దర్శన టిక్కెట్ బుకింగ్ విధానాలను ప్రారంభించారు. ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సంపూర్ణ సహకారంతో ఆలయ పాలక మండలి చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆలయ అభివృద్దిపై తనదైన శైలిలో మార్గాన్వేషణ చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఆలయ పున ఃనిర్మాణ పనులకు అన్ని వర్గాలనుండి భారీ ఎత్తున విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే అమ్మవారి ఆలయానికి పెద్ద సంఖ్యలో విచ్చేసే భక్తుల సౌకర్యార్ధం శుక్రవారం రోజున దాతల సహకారంతో అన్నదాన పథకం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుండి విశేష స్పందన లభించడంతో శాశ్వతంగా అమ్మవారి అన్నదాన ట్రస్ట్ ఏర్పాటుకు ముందడుగు వేశారు. అదేవిధంగా అమ్మవారి దర్శన టిక్కెట్స్‌కు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని భావించారు. ఇందులో భాగంగా వైసిపి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డికి ట్రస్ట్ విషయాన్ని వివరించి మొదటి దాతగా వ్యవహరించాలని కోరారు. ఇందుకు సాను కూలంగా స్పందించిన పార్లపల్లి మొదటి దాతగా రూ.10,116/-లు అన్నదాన ట్రస్ట్‌కు ప్రకటించారు. గురువారం ఆలయంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంఎల్ఏ తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరై ఆన్‌లైన్ టిక్కెట్ విధానాన్ని స్వయంగా టిక్కెట్ కొనుగోలు చేయడం ద్వారా ప్రారంభించారు. అదేవిధంగా నిత్యాన్నదాన ట్రస్ట్ రిజిస్ట్రేషన్ పత్రాలను హర్షిత్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ ఈఓకు అందజేశారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి, అన్నదాన ట్రస్ట్‌కు భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి దాతలుగా సహకరించాలని హర్షిత్ కోరారు. ఆలయ ఈఓ పుట్టా రామకృష్ణా రెడ్డి సమర్ధవంతమైన సుపరిపాలన, తోడ్పాటుతో పాలక మండలి చైర్మన్ సముచిత నిర్ణయాలతో అంచెలంచెలుగా ఆలయ అభివృద్ధికి అంకితమవుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, పాలక మండలి సభ్యులు వేమారెడ్డి, శిరీష్ రెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి, సి.ఉష కేశవులు, మాదవి, కోలా మల్లికార్జున్, ఎంపిటిసి రాజయ్య, నాయకులు మస్తాన్, బండారు హేమచంద్రారెడ్డి, యారాశి రామ్‌తేజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ ఉల్లాస భరితంగా వైయస్సార్ గ్రామీణ క్రికెట్ టోర్నీ

**-విన్నర్‌గా బజరంగి జట్టు, రన్నర్‌గా అవిలాల జట్టు**
**-విజేతలకు బహుమతులు అందజేసిన కలెక్టర్, ఎస్పీ**



తిరుపతిరూరల్, జూన్ 8 ప్రభాతవార్త: తుమ్మలగుంట మైదానంలో వైయస్సార్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠ, ఉల్లాస భరితంగా కొనసాగుతుంది. గురువారం జరిగిన మ్యాచ్‌లలో విన్నర్‌గా బజరంగి జట్టు నిలవగా, రన్నర్‌గా అవిలాల జట్టు నిలిచింది. విజేతలకు కలెక్టర్ వెంకట రమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వరరెడ్డి పథకాలతో పాటు ట్రోఫిని అందజేసారు. గత 25 రోజులుగా యువతను ఉర్రూతలు ఊగించిన వైయస్సార్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపటానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కృషి అభినందనీయమని అన్నారు. పెద్దఎత్తున యువతను ఒకే వేదికపైకి తీసుకోచ్చిన ఘనత తిరుపతిరూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిలోమీటరు దూరం ఆదమరిస్తే ప్రాణాలు పోవడం ఖాయం

**ఒక డిప్యూటీ సిఎం.. ఇద్దరు మంత్రులు.. మారని దుస్థితి**
**చంద్రబాబు వస్తే బాగుపడుతుందా..? వాహనచోదకులు..!**



చంద్రగిరి, జూన్ 8 ప్రభాతవార్త: కిలోమీటర్ దూరం వున్న రోడ్డుపై ప్రయాణంలో ఆదమరిస్తే ప్రాణాలు పోవడం ఖాయమంటూ వాహన చోదకులు తీవ్ర పదజాలంతో తిట్టుకుంటూ వెళుతున్నారు. మల్లవరం సర్కిల్ నుండి కాలూరు వరకు ఆరు వరసల రహదారిని అనుసంధానం చేస్తూ నిర్మాణం దాదాపు 7 ఏళ్ళ క్రితం చేపట్టిన విషయం తెలిసిందే. రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారుల అభివృద్ధి నాగరికతకు చిహ్నాలుగా భావిస్తూ భారత ప్రభుత్వం పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిని ఆరువరసలతో విస్తరించింది. ఈ క్రమంలోనే మదనపల్లి నుండి తిరుపతి, ఎయిర్ పోర్టు, చెన్నై, విజయవాడకి వెళ్ళే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకూడదనే ముందస్తు ఆలోచనతో కాలూరు నుండి మల్లవరం సర్కిల్ వరకు నాలుగు వరసలతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. కారణాలు తెలియవు కానీ ఏళ్ళ తరబడి ఈ రోడ్డు అవసాన దశ అనుభవిస్తూ ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు నరకం చూపిస్తున్నది. కేవలం కిలోమీటరు దూరం వున్న ఈ మార్గాన్ని అధిగమించాలంటే కనీసం 20 నిమిషాలు ప్రయాణించాల్సిందే. కాదని ఎవరైన అతిగా వ్యవహరిస్తే ఆసుపత్రికి వెళ్ళే అవసరం లేకుండానే శ్మశాన వాటికకు వెళ్ళాల్సిందే నంటూ వాహనచోదకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఒక డిప్యూటీ సిఎం, ఇద్దరు మంత్రులు వున్నప్పటికీ ఈ రోడ్డు దుస్థితిని అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటనే దూషణలు నానాటికీ తీవ్రమవుతున్నాయి. ఈ మార్గంలో నిత్యం ఎంతో మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, శ్రీవారి భక్తులు, ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు తిరుగుతున్నప్పటికీ రహదారి నిర్మాణంపై మాట్లాడే సాహసం చేయడం లేదు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ప్రారంభమైన రోడ్డు నిర్మాణం మళ్ళీ ఆయనే సిఎంగా వస్తేగానీ పూర్తి కాదేమో అంటూ వాహన చోదకులు వాపోతున్నారు. కనీసం అప్పుడు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు తన సొంతూరు నారావారిపల్లికి ఈ మార్గంలో ప్రయాణిస్తారనే భయంతోనైనా అధికారులు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తారేమో అంటూ బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ రోడ్డు దుస్థితిని పరిశీలించి తారు రోడ్డు నిర్మాణ పనులు చేపడతారని ఆశిద్దాం..

## తిరుపతిలో జాయ్ రైడ్

**-తిరుపతి టు చంద్రగిరి ఫోర్ట్ వరకు**
**-ఏరోడాన్ సంస్థ జాయ్ రైడ్ బుకింగ్‌ను ప్రారంభించిన మోహిత్‌రెడ్డి**



తిరుపతిరూరల్, జూన్ 8 ప్రభాతవార్త: తిరుపతి, చంద్రగిరి అందాలను వీక్షించేందుకు ఏరోడాన్ హెలికాప్టర్ సంస్థ జాయ్ రైడ్ పేరుతో హెలికాప్టర్ పర్యటనకు చర్యలు చేపట్టినట్లు చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ తెలిపారు. గురువారం పోలీసు గ్రౌండ్ లో సంస్థ నిర్వాహకులతో కలిసి మోహిత్‌రెడ్డి హెలికాప్టర్ జాయ్ రైడ్ బ్రోచర్, బుకింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీవారి భక్తులతో పాటు చంద్రగిరి, తిరుపతి ప్రజల కోసం అందుబాటులోకి వచ్చిన హెలికాప్టర్ జాయ్ రైడ్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అత్యవసర సేవలకు సహకారం అందించే ఏరోడాన్ హెలికాప్టర్ సంస్థ సరికొత్త హెలికాప్టర్ పర్యటనను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఈనెల 16 నుండి 19వ తేదీ వరకు నాలుగురోజుల పాటు ప్రయోగాత్మకంగా పరిశీలించినట్లు తెలిపారు. తిరుపతి ఎస్పీ కార్యాలయ మైదానం నుంచి బయలుదేరి చంద్రగిరి కోటను చుట్టి తిరిగి మైదానం చేరుకుంటారన్నారు. ఇందుకు ఒక్కొక్కరికి రూ.6వేలు రుసుం నిర్ధారించినట్లు వెల్లడించారు. ఇతర వివరాలకు 9384848441 సంప్రదించాలన్నారు.

## తగల బడిపోతున్న కైలాసగిరులు



శ్రీకాళహస్తి, జూన్ 8 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరునికి సంబంధించి కైలాసగిరుల్లో మంటలు చెలరేగుతున్నాయి. నెల క్రితం మంటలు చేలరేగగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు చొరవ చూపి మంటలను ఆర్పటానికి ప్రయత్నించారు. అయితే గురువారం ఉదయం నుంచి భరద్వాజతీర్థంలోని కైలాసనదన్ నుంచి మంగలు చెలరేగాయి. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆతని సహచరులతో కలసి మంటలను ఆదుపులోకి తెచ్చారు. సాయంత్రానికి మంటలు మణికంఠేశ్వరాలయం వైపు అల్లుకున్నాయి. దాంతో చైర్మెన్ చొరవ చూపి అగ్నిమాపక దళ సిబ్బందితో సమన్వయం చేసుకొని మంటలు కొండదిగ కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అయినా వేసవి కాలం కొండల్లో మంటలు చెలరేగితే అంత ఈజీగా అదుపులోకి వస్తాయా? అందులో కైలాసగిరుల్లో గడ్డి చెట్లు పెరిగిపోయాయి.

**రక్షణ సిబ్బంది ఆలయ విధుల్లో ...**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా హరితాభివృద్ధి పథకాన్ని అమలు చేసారు. ఇక్కడ రక్షణ సిబ్బందిని నియమించారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజల్లో ప్రతి రోజూ కాసులు కళ్ళకు కనబడుతుండటంతో తమ పలుకుబడిని ఉపయోగించి హరితాభివృద్ధి పథకంలో పని చేసే సిబ్బంది ఆలయంలో తిష్టవేశారు. దాంతో కైలాసగిరుల్లోని లక్షల విలువ చేసే టేకు చెట్లు కొట్టి తీసుకెళుతున్న కాపాడే దిక్కులేదు. ఇక ఇక్కడ ప్రవేశించకుండా సిబ్బందిని నియమించారు. కానీ వారు అక్కడ లేనందువల్ల పరిస్తితి ఆగమ్యగోచరంగా మారింది.

## స్విమ్స్‌లో అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ విజయవంతం



తిరుపతి టౌన్ , జూన్ 8 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థలో అన్నమయ్య జిల్లా సదుం మండలం ఎం.చైతన్య (13) బాలుడికి దవడ ఎముకకు క్యాన్సర్ సోకి స్విమ్స్ సర్జికల్ ఆంకాలజి విభాగంలో సర్జరీ కోసం అడ్మిట్ అయ్యారు. సర్జికల్ ఆంకాలజి విభాగం వైద్యులు డా. నరేంద్ర, డా. నగేష్ ఆధ్వర్యంలో క్యాన్సర్ సోకిన దవడ ఎముక భాగం తొలగించారు. అనంతరం ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి చెందిన వైద్యులు డా. ప్రవీణ్ కుమార్‌రెడ్డి, డా.నాగతేజ, అనస్థిషియా డాక్టర్ అలోక్ సమంత్ రాయ్ గార్లు సంయుక్తంగా ఎడమ కాలి ఎముకను తీసి దవడ భాగంలో ఏర్పాటు చేసి ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నిర్వహించారు. ఈ క్లిష్టమైన సర్జరీ 8 గంటల పాటు కొనసాగింది. పేషంట్ ఆరోగ్యంగా ఉన్నారని స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్జికల్, ప్లాస్టిక్ సర్జరీ, అనస్థీసియా విభాగాల వైద్యుల బృందాన్ని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. బి.వెంగమ్మ అభినందనలు తెలిపారు. చైతన్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు ఈ సర్జరీ పూర్తి డా. వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ ఉచితంగా చేశారు. మేము ఎటువంటి డబ్బులు చెల్లించలేదని, దీనికి సహకరించిన స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. బి. వెంగమ్మకి, డాక్టర్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## స్మార్ట్ సిటీ పనులపై వీసీలో వివరించిన కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, జూన్ 8 ప్రభాతవార్త : తిరుపతి స్మార్ట్ సిటీ తరపున జరుగుతున్న ప్రాజెక్టు పనుల గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిల్లీ నుంచి కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన స్మార్ట్ సిటీ మిషన్ డైరెక్టర్ కునాల్ కుమార్‌కు తిరుపతి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత వివరించారు. మొదట మిషన్ డైరెక్టర్ కునాల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ప్రాజెక్టులకు ఉపయోగించాలని, చేపట్టిన ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి స్మార్ట్ సిటి ఎండి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత స్పందిస్తూ తిరుపతి నగరంలో జరుగుతున్న ప్రాజెక్టుల వివరాలను, జరుగుతున్న పనుల దశలను వివరించడం జరిగింది. ఐట్రీపుల్ సి పనులు గురించి మిషన్ డైరెక్టర్ అడగగా, పనులు చురుకుగా జరుగుతున్నాయని, త్వరలోనే మిగిలిన పనులు పూర్తి చేసి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని హరిత తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ సిబ్బందిలు పాల్గొన్నారు.

## సంజీవని బ్లాక్‌లోకి పులి కూనలు : క్యూరేటర్



తిరుపతి ప్రెస్‌క్లబ్, జూన్ 8 ప్రభాతవార్త: స్థానిక శ్రీ వెంకటేశ్వర జూపార్కు వైద్యశాలలోని ప్రత్యేక గదిలో సంరక్షించబడుతున్న 5 నెలల వయసు గల మూడు పులి కూనలను నైట్ హౌస్, పడాక్, బాత్ టబ్ సౌకర్యం కలిగిన సంజీవని బ్లాక్‌కు తరలించామని జూ క్యూరేటర్ సి.సెల్వం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సిసిఎఫ్(వైల్డ్‌లైఫ్) మరియు చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్, మంగళగిరి వారి సూచనల మేరకు డా॥నవీన్ కుమార్, అడ్వయిజరీ కమిటీ సభ్యుడు డా॥మాల కొండయ్య, డా॥గంగరాజు, అలాగే జూ వైద్యుల సమక్షంలో పులి కూనలను సౌకర్యంతమైన వేరే చోటికి మార్చడం జరిగిందని ఆయన అన్నారు. పులి కూనల ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉందని, అలాగే అవి కొత్త వసతులకు అలవాటు పడటమే కాకుండా, సంపూర్ణ ఆహారం తీసుకుంటుండటం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. అవి రోజులో ఉదయం, సాయంత్రం రెండు సార్లు నీటి కొలనులో ఈదేలాగా ఏర్పాటు చేశామన్నారు. వైద్యుల సూచనల మేరకు పులి కూనలకు న్యూట్రిషన్ ఫుడ్, మెడికేషన్ అందిస్తున్నామన్నారు. వాటి వ్యాయామం కోసం చెక్క కొయ్యలు ఏర్పాటు చేశామని, మూడు నెలల తరువాత పెద్ద ఎన్‌క్లోజర్‌కు మార్చడం జరుగుతుందని క్యూరేటర్ సెల్వం వివరించారు.

## ఫిర్యాదు పరిష్కారానికి రోడ్డు పరిశీలన

**ఎస్‌కెడి నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణం పనులు పది రోజులు చేపడుతాం**
**నగర అభివృద్ధికి తొలి ప్రాధాన్యత : మేయర్ డాక్టర్ శిరీష**



తిరుపతి కార్పొరేషన్, జూన్ 8 ప్రభాతవార్త : నగర పరిధిలోని 12 డివిజన్ ఎస్‌కెడి నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులు పది రోజుల్లో మొదటుపెడతామని మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. ఎస్‌కెడి నగర్ ప్రజల ఫిర్యాదు పై గురువారం ఉదయం తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీష, డిఈ సంజయ్ కుమార్, సచివాలయ సిబ్బంది రోడ్లను పరిశీలించారు. ఎస్‌కెడి నగర్ వాస్తులతో పది రోజుల్లో 20 లక్షల 50 వేల రూపాయిల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతామని తెలిపారు. గతంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలియజేసారు. గతంలో సిసి రోడ్డు పనులు కొరకు టెండర్లు పిలిచి అనుమతులు ఇవ్వడం జరిగిందని పది రోజుల్లో పని మొదలుపెట్టి త్వరగా పూర్తి చేయాలని డిఈ కాంట్రాక్టర్‌ని మేయర్ ఆదేశించారు. తిరుపతి అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మేయర్ డాక్టర్ శిరీష వారితో పాటు డిఈ సంజయ్ కుమార్, సచివాలయ సిబ్బంది వున్నారు.

# చక్రస్నానంతో వైభవంగా ముగిసిన కల్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



తామరగుంట పుష్కరణిలో శ్రీవారికి జరిగిన చక్రస్నానానికి ఆశేషంగా తరలివచ్చిన భక్తులు

నారాయణవనం, జూన్ 8 ప్రభాతవార్త : పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న నారాయణవనంలోని పద్మావతీ దేవి సమేత కల్యాణ వే ంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబందించి గురువారం చక్రస్నానంతో ముగిసింది. అంతముందు ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుడు పల్లకీలో నగరవీధుల్లో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. రాత్రి 8 గంటలకు కల్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు సంబందించి ధ్వజావరోహణంతో ముగిసింది. భక్తులు అడుగడుగునా టెంకాయహారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. అంతకు ముందు ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో శ్రీవారిని మేల్కొల్పారు. అనంతరం పల్లకీలో అధిరోహించి మాడ వీధి, మెయిన్‌రోడ్డు, కొత్తబజారువీధి, పాత బజారు వీధి, ఎగువ, దిగువపద్మాశాలీ వీధి, తేరువీధుల్లో ఊరేగుతూ తామరగుంట పుష్కరిణీకీ తీసుకెళ్లారు. తర్వాత కల్యాణ వేంకటేశ్వరునికి ఘనంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం తామర గుంట పుష్కరణీలో శ్రీవారికి సుదర్శన చక్రస్నానం ఘనంగా నిర్వహించారు.

మండల నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు చక్రస్నాన వేడుకలను తిలకించడానికి తరలివచ్చారు. వేలాది మంది భక్తుల సమక్షంలో శ్రీవారికి చక్రస్నానం నిర్వహించారు. భక్తుల గోవిందనామా స్మరణతో పుష్కరిణి కళ కళలాడింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీఇఓ నాగరత్న, ఎఇఓ మోహన్, సూపర్‌టెండెంట్ ఏకాంబరం, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితంఇన్స్‌పెక్టర్ భరత్, సివిల్ ఇంజనీర్ గురుప్రసాద్, నారాయణ వనం సర్పంచ్ కెజి శారదమ్మ గణేషన్, అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, నరసింహరాఘవ భట్టాచార్య, శ్రీనివాస భట్టాచార్య, వివిధ శాఖలకు చెందిన టిటిడి అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.


అనంతపురం రేంజి డిఐజి అమ్మిరెడ్డికి గురువారం వరసిద్ధి వినాయకస్వామివారి దర్శనాంతరం తీర్థ ప్రసాదాలు అందిస్తున్న ఆలయ అధికారులు. - ప్రభాతవార్త, కాణిపాకం